ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో అశోక్‌కు జేఎన్‌టీయూ డాక్టరేట్



నవతెలంగాణ-అంబర్‌పేట

జేఎన్‌టీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న నల్గొండ అశోక్‌కు జేఎన్టీయూ డాక్టరేట్ లభించింది. మహబూబాద్ జిల్లా కేసముద్రంకి చెందిన అశోక్ జేఎన్టీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ప్రొఫెసర్ ఎస్ఎస్ దిలీప్ ఆధ్వర్యంలో "ఎఫెక్ట్ ఆఫ్ వేరిడ్ ట్రెనింగ్ డిజైన్స్ ఆన్ జనరల్ మోటార్ ఎబిలిటీ అమంగ్ ఇంటర్ కాలేజీ ఎట్ బాస్కెట్ బాల్ ప్లేయర్స్ ఎట్ హైదరాబాద్" అంశంపై పరిశోధన చేసినందుకు ఆయనకు డాక్టరేట్ లభించింది. ఇటీవల జరిగిన జేఎన్‌టీయూ స్నాతకోత్సవంలో ఇస్రో డైరెక్టర్ ఎస్పీ సోమనాథ్ జేఎన్టీ యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్ట నరసింహారెడ్డి ఆయనకు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తన శిక్షణలో కనీసం ఇద్దరు క్రీడాకారులైన జాతీయ జట్టుకు బాస్కెట్ బాల్‌లో ప్రాతినిధ్యం వహించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హైదరాబాద్
మంగళవారం | జనవరి 09, 2024 | www.navatelangana.com

మూగ విద్యార్థులకు చెవి పరీక్షలు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

మూగ చిన్నారులకు చెవి పరీక్షలు నిర్వహించామని హైదరాబాద్ జిల్లా ఐఈ కో-ఆర్డినేటర్ కనీజ్ ఫాతిమా అన్నారు. సోమవారం నాంపల్లి మండల డిప్యూటీ ఐఓఎస్ సత్యవతి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆలియా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాంపల్లి మండల భవితా సెంటర్, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యర్థిస్తున్న మూగ విద్యార్థులకు చెవి పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. వివిధ పాఠశాలలకు చెందిన మూగ చిన్నారులకు హియరింగ్ మిషన్ అందించేందుకు డబ్ల్యూ.ఈ.హెచ్.ఈ.ఏ.ఆర్ ఎస్ యూ ఆర్గనైజేషన్ చెందిన వైద్యులు డాక్టర్ ఆదిత్య, డాక్టర్ ఎదుకృష్ణలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలియా ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం విశ్వనాథ్ గుప్తా, ఐ.ఈ. ఆర్.పిలు వి.అమరావతి, శ్రీ రజినీ, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు

మెగా డీఎస్సీలో 40వేల టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

మెగా డీఎస్సీలో 40వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నిరుద్యోగ సంఘం అధ్యక్షులు నీల వెంకటేష్, సి. రాజేందర్ ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్ద ఎత్తున ఖాళీలను భర్తీ చేయాలని ఆదేశాలు ఇస్తుంటే కొందరు విద్యాశాఖ అధికారులు పది నుంచి పన్నెండు వేలు మాత్రమే ఖాళీగా ఉన్నాయని తప్పుడు లెక్కలు చూపుతున్నారన్నారు. వాస్తవంగా ఎన్ని ఖాళీలు ఉన్నాయో లెక్కించాలని 10 సంవత్సరాల కాలంలో ఎంత మంది రిటైర్ అయ్యారు, ఎంతమంది ప్రమోషన్ పొందారు, ఇతర కారణాలతో ఎన్ని ఖాళీలు ఏర్పడ్డాయో లెక్కించి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో 25వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. టీచర్ పోసులు భర్తీ చేయకపోవడంతో 16 వేల పాఠశాలలో ఇంగ్లీష్, మథ్స్, సైన్స్ పాఠాలు చెప్పేవారు లేరు. విద్యార్థులకు ఈ సబ్జెక్టులో విషయ పరిజ్ఞానం లేక చదువులల్లో వెనుకబడిపోతున్నారు. మెగా డీఎస్సీలో 40వేల టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని కోరారు. టీచర్ పోస్టుల భర్తీని నిరుద్యోగులకు ఉద్యోగం ఇస్తున్నా మనే బడ్జెటు ఖర్చు అవుతుందని కోణంలో చూడరాద న్నారు. ఈ టీచర్ల ద్వారా భావి భారత పౌరులైన బాల లను తీర్చిదిద్ది ఈ సమాజానికి ఉపయోగపడే గొప వారికి తయారు చేస్తామన్నామనే కోణంలో చూడాలన్నారు. ఈ సమావేశానికి నీల వెంకటేష్, గుజ్జ కృష్ణ, సి. రాజేం దర్, జిల్లపల్లి అంజి, గోరేగే మల్లేష్ యాదవ్, అనంతయ్య, పి. సుధాకర్, జి.కృష్ణ యాదవ్, నందా గోపాల్, కోటేశ్వరి, మోడి రాందేవ్, ఉదయ్, లింగయ్య యాదవ్, నిమ్మల వీరన్న, శ్రీమాన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీని పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేయాలి

- అపాయింట్మెంట్ తేదీని ప్రకటించాలి
- తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ ఆర్టీసీని పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేయాలని అందుకు అపాయింట్మెంట్ తేదీని వెంటనే ప్రకటించాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆర్టీసీ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ సెంట్రల్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆర్టీసీ పూర్తిస్థాయిలో నష్టాలలో కూరుకుపోయిందన్నారు. ఆర్టీసీ సమస్యలను పరిష్కరించకుండా యూనియన్లపై కక్ష సాధింపు చర్యలు చేపట్టారన్నారు. తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని అసంపూర్తిగా వదిలేశారని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు. సీసీఎస్, పీఎఫ్, ఎస్ఆర్ బీఎస్, ఎస్ బీటీ కార్మికులకు రావలసిన మూడు వేల కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలన్నారు. 2017 , 20 ,21 వేతనాల సవరణ చేపట్టి 2013 వేతన సవరణ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు డివి కే రావు, పొన్న శ్రీనయ్య, గొల్ల రవీందర్, స్వాములయ్య, పీకే మూర్తి, ఎండి తిలక్, నరేందర్, సంపత్ కుమార్, బుల్లెట్ పాండు, సాయిలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ టీఎస్ఎంసీ సభ్యుల ప్రమాణస్వీకారం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ టీఎస్ఎంసీ నూతన కార్యవర్గం ఏర్పడింది. సోమవారం కోఠి డిఎంఈ ఆడిటోరియంలో ఇటీవల టీఎస్ ఎంసీ ఎన్నికలలో హెచ్ఆర్‌డిఏ ప్రతినిధులు విజయం సాధించారు. తెలంగాణ వైద్య విద్య సంచాలకులు డాక్టర్ త్రివేణి, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బీ.నాగేందర్, టీఎస్ఎంసీ సభ్యుడు డాక్టర్ సిద్దిపేట రమేష్‌ల సమక్షంలో నూతన సభ్యులతో ప్రస్తుత చైర్మెన్ డాక్టర్ రాజలింగం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ.. ఆరోగ్య సంరక్షణకు తమ ప్యానెల్ పూర్తిస్థాయిలో కృషి చేస్తుందన్నారు. గత 17 ఏళ్లుగా టీఎస్ఎంసీకి ఎన్నికలు నిర్వహించామని కోరిన పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. గత ఏడు ఏళ్లుగా వైద్యుల సమస్యల పరిష్కారం కోసం, టీఎస్ఎంసీ ఎన్నికల కోసం వీరోచితంగా పోరాడిన హెచ్ఆర్‌డీఏ ప్యానల్ సభ్యులందరి నీ గెలిపించిన వైద్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. టీఎస్ఎంసీ ఎన్నికల సందర్భంగా హెచ్ఆర్‌డిఏ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని కచ్చితంగా నేరవేరుస్తామన్నారు. ప్రధానంగా టీఎస్ఎంసీకి నూతన భవనం ఏర్పాటు, ఆరోగ్య సంరక్షణగాను నకిలీ వైద్యుల ఆట కట్టించేందుకు తమ పానెల్ పూర్తిగా కృషి చేస్తుందన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో డాక్టర్ మహేష్ కుమార్, డాక్టర్ ప్రతిభాలక్ష్మి, డాక్టర్ రాజకుమార్, డా. శ్రీనివాస్ జి, డాక్టర్ కిరణ్ కుమార్, డా.ఆనంద్, డాక్టర్ ఎగ్ అన్న, డా.రవికుమార్, డాక్టర్ నరేష్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ సన్నీ, డాక్టర్ విష్ణు, డాక్టర్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మొదటి క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 9వ ఎట్టం సదానంద్ క్రికెట్ టోర్నమెంట్ మొదటి క్వార్టర్ ఫైనల్స్ ఆట పోటీలు జింఖానా మైదానంలో జరిగాయి. ఈ మ్యాచ్‌ల్లో గాంధీ ఆస్పత్రిపై జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, వాటర్ వర్క్స్ డిపార్టుమెంట్‌పై హైదరాబాద్ యూత్ ఫోర్స్, క్లాస్ ఫోర్‌పై వక్ఫ్‌బోర్డు, ఉస్మానియా కళాశాలపై ఆర్టీఏ, డీఈవోపై సీఆర్వో జట్లు విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్. విక్రమ్ కుమార్, సభ్యులు వైదిక శాస్త్ర, శ్రీధర్ నాయుడు, ముఖీం ఖురేషి, వహీద్ ఆట పోటీలు నిర్వహించారు.



హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ సి. రమేష్ సోమవారం నగరంలోని బండ్లగూడ ఆర్టీఏ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జేటీసీకి ఆర్టీవో సదానందం, ఎంవీఐలు పూలబొకే అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించాలని, ఎలాంటి ఫిర్యా దులు లేకుండా పనులు చేయాలని జేటీసీ సూచించారు. ఏ కౌంటర్‌లో ఏ పని జరుగుతుందనే విషయం తెలిసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ-బంజారా హిల్స్

క్షణికావేశంలో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రమణ సినీ నిర్మాత బండ్ల గణేష్ వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతను చందన అనే యువతిని 2 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. 4 నెలల నుంచి బంజారాహిల్స్ ఇంద్రానగర్‌లో నివసిస్తు న్నారు. కుటుంబ కలహాలతో పాటు అప్పుడప్పుడు చిన్నపాటి గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో మరో మారు చిన్నపాటి గొడవ కారణంగా సోమవారం భార్య తన గదిలో ఆత్మహత్య చేసుకుంది. బంజారా హిల్స్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేయగా ఆధారాలేమి లభించలేదు. అనుమా నాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

'కోట్లు విలువైన 286 ఎకరాల భూమి కబ్జా'

- అసలైన పట్టాదారు నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ వారసులందరు మరణం
- మరణించిన వ్యక్తికి వారసులు లేనట్టయితే, అతని ఆస్తి రాష్ట్రానికి చెందుతుంది
- భూములను స్వాధీనం చేసుకుని ప్రభుత్వం విక్రయించాలి
- నవాబ్ రయీస్ యార్ జంగ్ బహ దూర్ భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలి
- సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టీ.నరసింహ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, బాలనగర్ మండలం, కూకట్ పల్లి గ్రామంలో వారసులు లేని దివంగత నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ కు చెందిన సర్వే నెంబర్.1007లోని 286 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని, రూ.22,880 కోట్లు విలువైన ఈ భూమిని బహిరంగ వేలం వేయడం ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజా సంక్షేమ పథకాల అమలు కోసం ఉపయోగించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టీ.నరసింహ సీఎం ఎ.రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ తో పాటు ఆయన కుటుంబం మొత్తం మరణించడంతో వేలాది కోట్ల రూపాయల విలువైన ఆ భూమిని కొంత మంది సంఘ విద్రోహ శక్తులు ఫోర్జరీ రిజిస్ట్రేషన్ పత్రాలను సృష్టించి ఆక్రమించుకుంటున్నారని చెప్పారు. నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్‌కు చెందిన భూములకు సంబంధించిన వ్యవహారాలపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించాలని, ఈ భూములకు సంబంధించి ఫోర్జరీ, నకిలీ డాక్యుమెంట్లను సృష్టించిన వ్యక్తులు, సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సర్వే నెంబర్.1007లోని 286 ఎకరాలతో కూడిన ఈ ప్రధాన భూమి ప్రస్తుత మార్కెట్ విలువ ఎకరాకు రూ.80 కోట్లు కాగా మొత్తం విలువ దాదాపు రూ.22,880 కోట్లు ఉంటుందని ఆయన వెల్లడించారు. 286 ఎకరాల భూమికి చట్టబద్ధమైన పట్టేదార్ అయిన నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ 1960లో మరణించారని, ఆయన మరణం తరువాత, ఆ భూమి ఆయన కుమారుడు ఫజిలత్ హుస్సేన్, అతని తల్లి, సోదరుడు, సోదరీమణుల పేరు మీద హక్కుగా నమోదు చేయబడిందని, తరువాత కాలంలో ఒకరొకరుగా మొత్తం కుటుంబ సభ్యులు అందరు మరణించారని ఆయన వివరించారు. సాధిక్ మొహియుద్దీన్ అనే వ్యక్తి ఆ భూములను నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ మనుమడు మహ్మద్ అలీ కొడుకు హషీమ్ అలీ అని తప్పుడు, ఫోర్జరీ మోసపూరిత హిబా, గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్లు సృష్టించి, అక్రమాలకు పాల్పడ్డాడని, హషీమ్ అలీ అనే పేరు అధికారిక రెవెన్యూ రికార్డులలో ఎక్కడ లేదని, అందుకు సంబంధించిన ఆధారాలు లేవని, ఆ డాక్యుమెంట్లు కేవలం కల్పితం మాత్రమేనన్నారు. ప్రైమ్ ప్రాపర్టీస్ అనే సంస్థ సర్వే నెంబర్. 1007లోని 286 ఎకరాలలో కొంత భూమి తమదని చెబుతుందని, కానీ అందుకు తగిన ఆధారాలు లేవని ఆయన చెప్పారు. మరోవైపు ప్రైమ్ ప్రాపర్టీస్ సంస్థ ఆ భూములలో నిర్మాణాలను చేపట్టేందుకు ఎలాంటి రిజిస్ట్రేషన్ చార్జీలను చెల్లించకుండా పలు డెవలప్మెంట్ అగ్రి మెంట్లను చేసుకుందని ఆయన తెలిపారు. హషీమ్ అలీ ఈ భూమిని ఎనిమిది మంది వ్యక్తుల భాగస్వామ్యంతో ఉన్న 'సహారా రియల్ ఎస్టేట్ అండ్ ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్ కన్సల్టెన్సీకి బహు మతిగా ఇచ్చాడని, ఆ తర్వాత దాని పేరు ను 'ప్రైమ్ ప్రాపర్టీస్'గా మార్చారని, నజీబ్ అహ్మద్ ప్రస్తుతం దాని మేనేజింగ్ పార్టనర్ గా పని చేస్తున్నాడని ఆయన వివరించారు. మరోవైపు భాగ్యనగర్ సొసైటీ, అనేక ఇతర సంస్థలు, పలు వురు వ్యక్తులు అసలు పట్టేదార్ అయిన ఫజిలత్ హుస్సేన్ నుండి భూమి కొనుగోలు చేశామని వాదిస్తున్నారని తెలిపారు. మోసపూరిత పత్రాల ఆధారంగా ప్రైమ్ ప్రాపర్టీస్ భూమి తమదేనని చట్టపరమైన చర్యలను ప్రారంభించిందని, దాంతో పాటు హైదరాబాద్ శ్రీ సిద్దార్థ ఇన్ఫ్రాటెక్ అండ్ సర్వీసెస్ లిమిటెడ్, ఏసీఈ హెచ్ఐటీసీ ప్రైవేట్ లిమిటెడ్ 2018లో జాయింట్ వెంచర్ డెవలప్ ఒప్పందాన్ని కుదుర్చుకుని పెద్ద మొత్తంలో డబ్బును అడ్వాన్స్ పొందిందని చెప్పారు. చట్ట ప్రకారం ఒక వ్యక్తికి వార సులు లేకుండా ఉంటే ఆ వ్యక్తి ఆస్తులు ప్రభుత్వానికే దక్కుతాయని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కబ్జాదారుల నుంచి విలువైన నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ భూములను కాపాడి, ఆ భూములను ప్రభుత్వమే విక్రయించి, వచ్చే ఆదాయంతో ప్రజా అవసరాలకు, ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని, నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాలకు పాల్పడ్డ సంఘ విద్రోహ శక్తులపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ భూముల వ్యవహారంపై వెంటనే జోక్యం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూములను స్వాధీనం చేసుకుని, ప్రభుత్వమే విక్రయించి వచ్చిన ఆదాయంతో ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ఇటీవలే సీఎం ఎ.రేవంత్ రెడ్డికి లేఖ రాశారని ఈ సందర్భంగా ఈ.టి.నరసింహ గుర్తు చేశారు.ఈ సమావేశంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శి బి.స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నెర్లకంటి శ్రీకాంత్, చెట్టు కింది శ్రీనివాస్, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై నన్ను ఓడించాయి



మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఒకటై తనను ఓడించాయని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో గౌడ ఐక్య సాధన సమితి రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను వి.శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తాను మంత్రిగా ఉన్న కాలంలో ఎంతో కష్టపడి రాష్ట్ర అభివృద్ధి, గౌడల సంక్షేమం కోసం కృషి చేశానని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆయన జయంతి నాటికి ట్యాంక్ బండ్‌పై ఆవిష్కరించాలని కోరారు. తమ ప్రభుత్వ హయంలో పాపన్న జయంతి, వర్ధంతిలను అధికార పూర్వ కంగా నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, వివిధ సంఘాల నాయకులు రామ్మోహన్ గౌడ్, బబ్బూరి బిక్షపతి గౌడ్, ఏడుకొండలు, నర్సింహ్మా గౌడ్, ప్రసాద్, మానస తదితరులు పాల్గొన్నారు.

యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎన్ఐఎంఎస్ఎంఇ) హెచ్‌సీడీసీ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం సహకారంతో అడ్వాన్స్‌డ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఈఎస్ డీపీ) ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ (భారత ప్రభుత్వం) సహకారంతో నైపుణ్య శిక్షణ కార్యక్రమం సోమవారం కోఠి మహిళా విశ్వ విద్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజ్జులత హాజరై ప్రారంభించారు. మాట్లాడుతూ.. ఈ ఇంటెన్సివ్ ప్రోగ్రామ్ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆధునాతన డిజిటల్ మార్కెటింగ్ సాధనాలతో సన్నద్ధం చేయడంపై దృష్టి పెడుతుందన్నారు. వ్యాపారాలను కొత్త ఆలోచనలు, ప్రయోగాత్మక అనుభవం కల్పిస్తుందన్నారు. శిక్షణలో పాల్గొన విద్యార్థులకు వ్యూహాలు, ఆధునాతన సాంకేతికతలతో వ్యాపారవృద్ధికి దోహదపడుతుందన్నారు. అడ్వాన్స్‌డ్ డిజిటల్ స్కిల్స్‌తో పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించడం జరుగుతుందన్నారు. రోజురోజుకీ అన్ని రంగాలలో డిజిటలైజేషన్ పెరుగుతుందన్నారు. ఈ డిజిటల్ యుగంలో మనం కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం చాలా ముఖ్యం అన్నారు. మారుతున్న కాలానుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వ్యాపారంలో, విద్య, ఉద్యోగ, జీవితం ఇంకా అనేక రంగాలలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రయ త్నించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ కె సరస్వతమ్మ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వారిజా రాణి, అసోసియేట్ ఫ్యాకల్టీ వి స్వప్న ,హెచ్‌సిడి సిడైరెక్టర్ డా.ఓ.భవాని పాల్గొన్నారు.

'కిడ్స్ ఫ్యాషన్ షోలో ప్రతిభ కనబరిచిన శిగ నికున్ష్ గౌడ్'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఆన్ లిమిటెడ్ ఫన్ సంస్థ ఆధ్వర్యంలో కిడ్స్ ఫ్యాషన్ షో-2024లో ఉత్తమ దుస్తుల ప్రదర్శనలో కేర్ మోడల్ హైస్కూల్‌కు చెందిన సిగ నికున్ష్ గౌడ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి, మొదటి స్థానంలో నిలిచాడని ఆ సంస్థ డైరెక్టర్ సోమేష్ ఆనంద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరం లోని వివిధ పాఠశాలలకు చెందిన 50 మంది పిల్లలు ఈ ఫ్యాషన్ షోలో పాల్గొని, తమ ప్రతిభ ను కనబరిచారు. చిన్న పిల్లలు బుడ్డి బుడ్డి డ్రెస్సులు వేసుకుని వాక్ చేస్తూ అలరించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు నికున్ష్ గౌడ్‌ను ఘనంగా సన్మానించి బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పిల్లలకు చిన్నత నం నుంచే చదువుతో పాటు తమలో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే భవిష్యత్తులో ముందుకు వెళ్ళడానికి దోహదపడుతుందన్నారు. ఫర్ఫామెన్స్, స్కిల్స్ వారికి భవిష్యత్తులో ఒక భాగం అవుతాయనే ముఖ్య ఉద్దేశ్యంతో ఇలాంటి ఈవెంట్స్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

నాలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- ప్రజలకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక చర్యలు తీసుకోవాలి
- కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్టార్మ్ వాటర్ నాలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. సోమవారం యాకుత్‌పుర నియోజకవర్గంలో కమిషనర్ స్థానిక ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌తో కలిసి పలు నాలా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ తలాబ్ కట్ట నాలా పనులను పరిశీలించారు. పూర్తి కావడానికి భూసేకరణ చేయాలని ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్‌ను కోరగా ఆస్తుల సేకరణ పూర్తి చేసి మిగిలిపోయిన పనిని పూర్తి చేయాలని అప్పటి వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం కమిషనర్ రెయిన్ బజార్ నాలా పనులను పరిశీలించారు. వాటర్ లాగింగ్ లేకుండా చేయాలని ఆదేశించారు. యాకుత్‌పురలో రైల్వే ట్రాక్‌కు ఆనుకొని ఉన్న మురుగుకాల్వ పాత రిటర్నింగ్ వాల్‌ను పునరుద్ధరించి పనులను చేపట్టాలన్నారు. యకుత్‌పురలో వెహికిల్ అండర్ పాస్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో వీ.యూ.పీ వర్షపు నీరు నిల్వ లేకుండా ఇప్పుడే నివారణకు చర్యలకు తగిన ప్రణాళిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఎస్.ఈ దత్తు, జోనల్ కమిషనర్ వెంకన్న, మెయింటెనెన్స్ ఎస్.సి, కార్పొరేటర్లు మహమ్మద్ వాసి, డాక్టర్ సమీనా, నస్రీన్ సుల్తానా, ముజఫర్, అల్మదార్ వాలజహి శాఫాత్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అధికారులతో కో-ఆర్డినేషన్ సమావేశం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

టీఎస్ఆర్‌టీసీ రంగారెడ్డి రీజనల్ మేనేజర్ ఏ శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం ఎంజీబీఎస్‌లో ఆర్టీసీ కార్యాలయంలో ట్రాఫిక్, పోలీస్ ఉన్నతాధికారులలో కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎంజీబీఎస్‌లో ఉండే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా తగినన్ని బస్సులు నడుపుతున్న నేపథ్యంలో పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్, ఇతర సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించామన్నారు. ఈ సమావేశంలో సుల్తాన్ బజార్ ఏసీపీ బాల గంగిరెడ్డి, చార్మినార్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, సౌత్ ఈస్ట్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రాంబాబు, మీర్ చౌక్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎండి నయీమ్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం కావాలి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

రాబోయే పార్లమెంటు ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకులు గోనే ప్రదీప్ రావు, రవీందర్ రావు, రమేష్ నాయక్ తదితర నాయకులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ జరిపించాలి'

టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవిని సన్మానించిన మున్సిపల్ ఉద్యోగుల సంఘం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై జ్యూడీషియల్ ఎంక్వయిరీ జరిపించాలని తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. సోమవారం మున్సిపల్ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్.తాజ్ మోహన్ రెడ్డి సంఘం ప్రతినిధుల బృందంతో టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడు తూ తెలంగాణ మున్సిపల్ ఉద్యోగులు గత తొమ్మిది సంవత్సరా లుగా ఎదుర్కొంటున్న సమస్యలు, అణచివేతలు, అక్రమ కేసుల బనాయింపు, గత ప్రభుత్వం ఉద్యోగుల పట్ల అవలం భించిన వైఖరి తదితర అంశాలపై వివరించారు. కొంత మంది ఉద్యోగు లు చెప్పిన మాటలు విని గత ప్రభుత్వం తెలం గాణ ఉద్యోగుల పట్ల అణచి వేత ధోరణితో ఉద్యోగులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనే తమ అసోసియేషన్ కు చెందిన వివిధ గ్రేడ్లలోని గెజిటెడ్ ఉద్యోగులు ఉద్యమంలో పాల్గొన్నారని, రాష్ట్ర ఆవిర్భావం తరువాత పలు క్రిమినల్ కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

రూ.30 లక్షలతో ఫుట్ పాత్ నిర్మాణ పనులు ప్రారంభం : ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఎర్రగడ్డ డివిజన్‌లోని డాన్ బాస్కో స్కూల్ ఎదురుగా సుమారుగా రూ.30 లక్షలతో వ్యయంతో ఫుట్‌పాత్ పనులను జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్, డివిజన్ నాయకులతో సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో అవినాష్ (ఏఈ ఎర్రగడ్డ డివి), శేఖర్ (వర్క్స్ ఇన్‌స్పెక్టర్), డివి జన్ అధ్యక్షుడు డి.సంజీవ, జావీద్, గంటా మల్లేష్, అజీమ్, ఎండీ అజర్, నసీర్ భాయ్, శ్రీను, శివరాజ్,గోపి, బాలు, నాను,జయంత్, దారా సింగ్ మహిళా నాయకులు రజియా, కళ్యాణి, సక్కుబాయి, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన క్రిస్టియన్ సోదరులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్‌ను జూబ్లీహిల్స్ నియోజక వర్గం క్రిస్టియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అండ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిషప్ కె విద్యా సాగర్, పా స్టర్, యేసు రాజు , పాస్టర్ జోసెఫ్ నాగేశ్వర్ రావు , పాస్టర్ కాశీనాథ్ , పాస్టర్ శిరోమణి , క్రైస్తవ నాయకులు రాకేష్ క్రిస్టోఫర్ , విజయ్ కుమార్ , విలియం , ఫ్రాంక్లిన్ పాల్గొన్నారు.

నయనోత్సవంగా పల్లవి మోడల్ స్కూల్ వార్షికోత్సవం



నవతెలంగాణ-బేగంపేట్

తిరుమలగిరి పరిధిలోని పల్లవి మోడల్‌స్కూల్ మొదటి వార్షికోత్సవ వేడుకను 'నయనోత్స వం'తో ఉల్లా సంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ బీజేపీ అధ్యక్షుడు, బార్ కౌన్సెల్ ఆఫ్ ఇండియా సభ్యుడు ఎన్. రామ్ చందర్ రావు, అగ్రికల్చర్ యూనివర్సిటీ మాజీ డీన్ ఏఎన్జీ రంగా, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ మెంబర్, ఫార్మ్ అండ్ రూరల్ సైన్స్ ఫౌండేషన్ విజయఖాదర్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అకాడమీ లిమిటెడ్- అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఆగ్నా ఫెర్నాండెజ్. ఇమేజ్ అండ్ ఫ్యాషన్ కన్సల్టెంట్/ న్యూట్రిషనిస్ట్ అనికా ఖారా తదితరులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శనకు మంత్రముగ్ధులయ్యారు. అలాగే స్కూల్ ముఖ్యఅతిథిగా చైర్మెన్ మల్కా కొమరయ్య, నోబెల్ డైరెక్టర్ కార్తీక్, అకాడమిక్ డైరెక్టర్ సుధ ఈ కార్యక్రమానికి హాజరై వేడుకను విజయవంతం చేశారు. మనోహరమైన ప్రదర్శనలతో విద్యార్థులు సాంస్కృతిక, నాటక, సాహిత్య నైపుణ్యాలను అద్భుతంగా ప్రదర్శించారు. నయనోత్సవ్ అనే పేరు కార్యక్రమానికి బాగా జస్టిఫై అయిందని అతిథులు అభిప్రాయపడ్డారు. చైర్మెన్ మల్కా కొమరయ్య డాక్యుమెంటరీ అదనపు ఆకర్షణగా నిలిచిందని, ఆయన అంత గొప్ప దార్శనికుడు ఎందుకు అయ్యారో, ఆయన చేసిన కృషిని తెలిపారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిదిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఎన్.రామచందర్‌రావు ఆయన కృషిని తెలియజేశారు. వార్షిక నివేదికను విజయలక్ష్మీసాగర్ అందించగా, ప్రిన్సిపాల్, విజయఖాదర్, ఆగ్నాఫెర్నాండెజ్, అనికాఖారా తదితరులు విద్యా ర్థులను, ఉపాధ్యా యులను, ప్రశంసించారు.

'కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి'


- సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రాష్ట్ర ప్రభుత్వం కార్మికశాఖకు మంత్రిని కేటాయించి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో వెంగల్‌రావునగర్ డివిజన్ యూసఫ్ గూడ లేబర్ అడ్డా వద్ద కార్మికులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికు లకు మోటార్‌సైకిల్ ఇవ్వాలని, పట్టణఉపాధి హామీ పథకం కల్పించాలన్నారు. సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ నాయకులు రాపర్తి అశోక్ మాట్లా డుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నెలరోజులైనా ఇప్పటివరకు కార్మికశాఖకు మంత్రిని కేటాయిం చలేదని, వెంటనే మంత్రిని కేటాయించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనాలు 10 సంవత్సరాలుగా సవరించలేదని, కనీస వేతనం ఒక కార్మికునికి నెలకు రూ.26,000 ఇవ్వాలని, పట్టణ కార్మికులకు పట్టణ ఉపాధి హామీ పథకం ద్వారా, సం వత్సరానికి రూ.200 రోజులు పని కల్పించి రాష్ట్ర ప్రభు త్వం అసంఘటితరంగా కార్మికులకు తోడ్పాటునందిం చా లని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ప్రసాదు, రమణ పుల్లయ్య, కృష్ణ, అప్పలనాయుడు, రమేష్, రాజు, కార్మికులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల బరిలో కొమరయ్య!



నవతెలంగాణ-కంటోన్మెంట్

మల్కాజిగిరి పార్లమెంటరీ స్థానానికి పోటీ చేసేందుకు ఈసారి విద్యాసంస్థల అధినేత మల్కామ్ కొమరయ్య పావులు కదుపుతున్నారు. బీజేపీలో తనకున్న ససంబంధాలతో తనకున్న సంబధాలతో ఆపార్టీ నుండి పోటీ చేయాలని యోచనలో ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నా యన్నారు. విద్యావేత్త ఆయన కొమరయ్య ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి మోడల్ హైస్కూల్‌తో పాటు పలు కాలేజీలకు కూడా అధినేతగా ఉన్నారు. అయితే తనకు బీజేపీ అవకాశం ఇస్తే తాను గెలిచే ఛాన్సులు నిండుగా ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరి పార్లమెంటరీ పరిధిలో వచ్చే ఏడు నియోజకవర్గాలలో తన విద్యాసంస్థలు ఉన్నాయని, విద్యార్థులు కూడా తన గెలుపునకు దోహ దం చేస్తారన్న ధీమాతో ఉన్నట్లు ఆయన తెలిపారు. సీఎంఆర్ విద్యా సంస్థల అధినేత చామకూర మల్లారెడ్డి కూడా ఈసారి మల్కా జిగిరి పార్లమెంటు నుండి పోటీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తుంద న్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని గతంలో తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసి ఘన విజయం సాధించారన్న అన్న ధీమా కూడా వ్యక్తం చేస్తున్నాడు. ఆయన ఈసారి మళ్ళీ తనకు అవకాశం ఇవ్వాలంటూ ఆది అధిష్టానం చుట్టూ చక్కర్లు కొడుతున్నారని వినికిడి. అయితే పార్ల మెంట్‌కి పార్టీలు ఎప్పటికప్పుడు కొత్త అభ్యర్థులను చేస్తూ ఉండటం ఒక గమనమార్గంగా ఉందని, మంత్రిగా పనిచేసి రెండోసారి మేడ్చల్ నుంచి రెండోసారి విజయం సాధించిన మల్లారెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పార్లమెంటు మెంబర్‌గా పోటీ చేయడా నికి సిద్ధమవుతున్నట్టు ఆయన వర్గీయులు కూడా తేల్చి చెప్తున్నారు.

ప్రతిభకు పరీక్ష క్రీడా చెస్ : సెర్గి తివియాకోవ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

చెస్ క్రీడ చాలా తెలివైన ఆటఅని, బేగంపేట చెస్‌స్కూల్ చిన్నారుల్లో విశేష ప్రతిభ ఉందని రష్యన్ చెస్ క్రీడాకారుడు, సూపర్ గ్రాండ్ మాస్టర్ సెర్గి తివియాకోవ్ అన్నారు. సోమవారం బేగంపేటలోని బేగంపేట చెస్ స్కూల్లో చిన్నారులతో చెస్ ఆడిన ఆయన మాట్లాడుతూ క్రీడాకా రులకు పలు మెళకువలు, సూచనలు చేశారు. భారతీయులు కనిపెట్టిన చెస్ క్రీడ ప్రపంచంలో తెలివైన ఆటగా ప్రసిద్ధికెక్కిందని, చెస్‌తో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. స్కూల్లోని క్రీడాకారులు శిక్షణ చాలా బాగుందని, చిన్నారుల విభాగంలో చెస్ స్కూల్ క్రీడాకారులు అమయ, ఆనయ ఇంటర్నేషనల్ ఛాంపి యన్స్‌గా నిలవడం అభినందనీయమన్నారు. సెర్గి తివి యాకోవ్ వరల్డ్ ఛాంపియన్‌గా గెలిచారని, సూర్‌గ్రాండ్ మాస్టర్ అని, ఆయన ఆపారమైన అనుభవం స్కూల్ చిన్నా రులకు ఉపయోగపడుతుందని కోచ్‌లు చైతన్య మురళి, స్రవంతి అన్నారు. తాము పిలిచిన వెంటనే వచ్చి తన అనుభవాలను క్రీడాకారులతో పంచుకోవడం ఆనం దంగా ఉందన్నారు. తక్కువ సమయంలో చెస్ స్కూల్ చిన్నారులు ఇంటర్నేషనల్లో ఛాంపియన్స్ నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏకాగ్ర చెస్ అకాడమీ సీఈఓ, కోచ్ సందీప్ నాయుడు, కోచ్ భరత్ కుమార్ రెడ్డి, క్రీడాకారులు వియాన్, కార్తికేయ పాల్గొన్నారు.

ఓయూ మీదుగా నిర్మించ తలపెట్టిన ఫ్లైఓవర్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి : నరసింహ



నవతెలంగాణ-ఓయూ

గత ప్రభుత్వం అనాలోచితంగా యూనివర్సిటీ మీదు గా ఎన్సీసీ గేటు నుండి తార్నాక మార్గ ంలో నిర్మించ తల పెట్టిన ఫ్లైఓవర్ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ చైర్మన్ వలిగొండ నరసింహ వీసీని డిమాండ్ చేశారు. వా రు మాట్లాడుతూ ఓయూలో ఫ్లైఓవర్ చేపడితే యూని వ ర్సిటీ వాతావరణం దెబ్బతి నడమే కాకుండా, యూనివర్సిటీ వైభవం దెబ్బతింటుందని ఆయన ప్రకటనలో కోరారు. అకా డ మిక్స్ పైన తీవ్ర ప్రభావం చూపి విద్యార్థులకు నష్టం కలిగే అవకాశం కూడా ఉందని, ఇది కేవలం కాంట్రాక్టర్లకు లబ్ది చేకూరడం కోసం గతప్రభుత్వం ఫ్లైఓవర్ నిర్మాణానికి శం కుస్థాపన చేసిందని, యూనివర్సిటీని నిర్వీర్యం చేయాలని కుట్రతో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని యూని వర్సి టీ అధికారులు వత్తాసు పలకడం వల్ల ఆనాడు విద్యా ర్థులను అక్రమ అరెస్టులతో నిర్బంధించి శంకుస్థాపన చేసి నట్లు గుర్తు చేశారు. ఈ విషయం పట్ల యూనివర్సిటీ వీసీ పునరాలోచించి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేని పక్షంలో యూనివర్సిటీలో ఉండే విద్యార్థి సంఘాలను ఉద్యోగ సంఘాలను ప్రొఫెసర్లను పూర్వ విద్యార్థు లను ప్రస్తుతం విద్యార్థులను కలుపుకొని మరో ఉద్యమాని నిర్మిస్తామని ఈ సందర్భంగా నరసింహ హెచ్చరించారు.

ఓమ్ని వ్యాన్‌లో మంటలు

నవతెలంగాణ-బేగంపేట్

మారుతి ఓమ్ని వ్యాన్‌లో మంటలు చెలరేగిన ఘటన బేగంపేట్‌లో పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రహదారి పక్కనే నిలిపి ఉన్న ఓమ్ని వాహనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో డ్రైవర్ అప్రమత్తమై వాహనంలో నుంచి బయటకు రావడంతో ప్రమాదం తప్పింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. వ్యాన్ పూర్తిగా దగ్ధమైందని, బేగంపేట నుండి ప్యాట్నీ వైపు వెళ్తున్న ఓమ్ని ఇంజన్ వేడెక్కడంతో ఒకసారిగా మంటలు వచ్చినట్లు, వాహనంలో డ్రైవర్ తోపాటు మరో వ్యక్తి ఉన్నారన్నాని అగ్ని మా పక అధికారులు తెలిపారు. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్నారు.

నాణ్యత పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి



- కిచెన్, వాటిలోని పదార్థాలు పరిశుభ్రంగా ఉన్నాయా..
- హోటళ్లు, రెస్టారెంట్స్ నుంచి క్రమం తప్పకుండా శాంపిల్స్ సేకరించాలి
- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు అధికారులు దష్టి సారించాలన్నారు. సోమవారం అడిషనల్ కమిషనర్ హెల్త్ స్నేహ శబరీష్, ఫుడ్ సేఫ్టీ అధికారులు, కార్పొరేటర్లతో మేయర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఫుడ్‌సేఫ్టీ ఇన్‌స్పెక్టర్లు ఆయా సర్కిళ్లలోని రెస్టారెంట్‌లు, హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లపై క్రమం తప్పకుండా తనిఖీలు చేసి శాంపిల్స్ సేకరించాలన్నారు. ఒకవేళా హోటళ్లపై నిర్దేశించిన ప్రమాణాలు పాటించకుంటే చర్యలు చేపట్టాలన్నారు. హోటళ్లు, రెసారెంట్‌లలో కిచెన్ పరిశుభ్రంగా ఉండేలా, అందులో వాడే పదార్థాలు నాణ్యతతో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫుడ్‌సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ద్వారా కల్తీ ఆహారంపై క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కల్తీ ఆహారంపై ఫిర్యాదు అందిన వెంటనే పరీక్షించి సంబంధిత సంస్థను మూసివేయుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ ఇన్ స్పెక్టర్లు ఈ.వీ.డీ.ఎం విభాగం సహకారంతో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ఫుడ్ సేఫ్టీ సహాయ సంచాలకులు బాలాజీ, నరసింహ రెడ్డి, కార్పొరేటర్లు సీ.వీ.రెడ్డి, శ్రవణ్, రాజశేఖర్ రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్, పద్మ వెంకట్ రెడ్డి ఫుడ్ సేఫ్టి ఇన్ స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి



గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి సికింద్రా బాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్, ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను తీర్చడానికి తక్షణ పరిష్కార మార్గాన్ని చూపడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రేటర్ నగర ప్రజలం దరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ ప్రజావాణి ప్రతి సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యా హ్నం 01:00 వరుకు నిర్వహిస్తామని, అధికారులందరూ తప్పకుండా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని ఆదేశించారు.

పొంగులేటిని కలిసిన కార్మిక నేతలు



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని సోమవారం సచివాలయంలో ఐఎన్‌టీయూసీ నాయకులు సంటి కుమార్, రమావత్ నాను నాయక్, భాస్కర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

కీలకమైన పదవులు మీ కులాలకు ఇస్తే సామజిక న్యాయం ఎలా? : ప్రొ. గాలి వినోద్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఉన్నత న్యాయస్థానంలో కీలకమైన అడ్వకేట్ జనరల్ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పదవులు మీ కులాలకు ఇస్తే సామజిక న్యాయం ఎలా పాటించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి అని ఓయూ మాజీడీన్ ఫాకల్టీఆఫ్‌లా ప్రొ.గాలివినోద్‌కుమార్ ప్రశ్నిచ్చారు. ఈ సందర్భంగా సోమ వారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయ శాఖలో ఉన్న 260 పదవుల్లో నైనా 93శాతం ఉన్న బీసీ ఎస్సీ, ఎస్టీ, మత మైనారిటీ మహిళలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

వంట సామాగ్రి వితరణ

మాజీ ఉపాధ్య క్షుడు సదా కేశవ రెడ్డి

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు రెండో వార్డులోని ఉషాగోదం వద్ద ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు ప్రతి అమావాస్యకు తూచా తప్ప కుండా అన్నదాన కార్యక్రమం చేస్తుంటా రు. ఈ సందర్భంగా వారికి చేయూత ను ఇచ్చే ందుకు గాను మాజీ ఉపాధ్య క్షుడు సదా కేశవ రెడ్డి ఉషగోడౌన్ ఫ్రెం డ్స్ అసోసియేషన్ వారికి పోచమ్మ దేవాలయానికి కలిపి రూ.2,00,000/- విలువ గల వంట సామా గ్రిను అందజేశారు. కేశవరెడ్డి మాట్లా డుతూ సమాజ సేవ చేసే వారికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ధర్నా



నవతెలంగాణ-ఓయూ

విద్యార్థులు గత కొన్ని నెలల నుండి నెలకొన్న సమస్యలని వెంటనే పరిష్కరించాలని ఆర్ట్స్ కాలేజ్ గేట్ ఎదుట సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ బయటికి వచ్చి విద్యార్థుల సమస్యలని తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి 10 నెలల మెస్‌బిల్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యా ర్థికి ఎస్ ఎస్‌పీ అండ్ ఈపాస్ ఈవిధంగా చేయాలని, రూ.100 వున్న బోనఫైడ్‌ఫీను రూ.10లకు తగ్గించాలని, విద్యార్థినులకు క్లాస్‌టైమ్‌కి అనుగుణంగా బస్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి, ప్రతివారంలో ఒకరోజు విద్యార్థుల హాస్టల్స్‌ను అధికారులు ఇన్‌స్పెక్షన్ చేయా లన్నారు. ఆర్ట్స్ కాలేజ్ నుండి సెంటినరీ హాస్టల్ వరకు లైట్స్, సీసీటీవీలని ఏర్పరిచి, ఆగంతకులు నుండి రక్షణగా ఒక సెక్యూరిటీ నియమించాలని సూచించారు. విద్యార్థులు తెలిపిన డిమాండ్స్ అన్ని వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని, హామీ ఇవ్వడంతో,ఆ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రిన్సి పాల్‌కు అందజేశారు. విద్యార్థులందరికీ ఏ సమస్య వచ్చినా ఏబీవీపీ అండగా ఉంటుందని ప్రిన్సిపల్ సమక్షంలో విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సాయి కుమార్, ధృహన్, విష్ణు, హరి, శ్రీనివాస్, తరుణ్, వినీత్, పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటు పడే వారికే అవకాశం కల్పించాలి

- తెలంగాణ రాష్ట్ర కేబుల్ టీవీ యాజమాన్యాల ఆత్మీయ సమ్మేళనంలో పలువురు జర్నలిస్టులు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణలోని అన్ని ప్రెస్‌క్లబ్ లలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటు పడే వారికే అవకాశం కల్పించాలని పలువురు జర్నలిస్టులు కోరారు.సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర కేబుల్ టీవీ యాజమాన్యాల ఆత్మీయ సమ్మేళనం నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రభుత్వానికి అభినందన, కృతజ్ఞత సభ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేబుల్ టీవీ యజమాన్యాల హక్కులు, పరిష్కారాల గురించి ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రభుత్వంతో చర్చించి కోర్ కమిటీ ఎన్నిక జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ 24 న్యూస్ టీవి, మీడియా టుడే టీవీ అధినేత కె.కోటేశ్వర్ రావు (కేకేఆర్), న్యూస్ 9 టుడే అధినేత సిచ్.వి.చలపతి రాజు, ఏడ బ్యూజేఏ, ఎక్స్ క్లూజివ్ టివి అధినేత అనంచిన్ని వెంకటేశ్వరావు తదితరులు పాల్గొని మాట్లాడా రు.ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను ప్రతి కేబుల్ టీవీ తీసుకుంటుందన్నారు. నూతన ప్రజాస్వామిక ప్రభుత్వానికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వంతో చర్చించి, ఒప్పించి ప్రభుత్వ ప్రకటనలు కేబుల్ టీవీ యాజమాన్యాలకు అందే విధంగా ఉండాలని కోర్ కమిటీ సమావేశం నిర్ణయం తీసుకుంటుందని సభ తీర్మానించిందన్నారు. కొన్ని ప్రెస్ క్లబ్ లలో మద్యంతో విచ్చల విడిగా జల్సాలు చేస్తూ జర్నలిస్టు వృత్తికి అవమానకరంగా ప్రవర్తిస్తున్నారని వారు ఆరోపించారు.దీన్ని పూర్తిగా ఖండిస్తూ త్వరలో సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి చేపట్టే ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు చెప్పారు. కోర్ కమిటీ సభ్యులుగా కె.కోటేశ్వర్ రావు, హెచ్.వి.చలపతి రాజు, అనంచిన్ని వెంకటేశ్వరావు, ఎం.రవి కుమార్, కృష్ణంరాజు, జితేందర్, దేవేందర్, రవీందర్, సాజితా సికిందర్, సిహెచ్.శ్రీనివాస్ రావు, బ్రహ్మం, గిరి, రవికుమార్ తదితరులు ఉన్నారు.

విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని విజయం సాధించాలి




ఐఏఎస్ బుర్ర వెంకటేశం

నవతెలంగాణ-ఓయూ

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రూపొందించిన నూతన కాల మాణిని విద్య శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలో సచివాలయంలో సోమవారం ఐఏఎస్ బుర్ర వెంకటేశం ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐఏఎస్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ ఈ నూతన సంవ త్సరం ప్రతీ ఒక్కరి జీవితంలో వెలుగులు నిండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించే వరకు కృషి చేయాలన్నారు. విద్యార్థులే ఈ దేశానికి పట్టుగొమ్మలన్నారు. జి.రవి, ఓయూ ప్రొఫెసర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటి ఫిర్యాదులను అప్పుడే పరిష్కరించాలన్నారు. వివిధ మండలాల తహసీల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ తమ పరిధిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణ, ఇతర శాఖల నుంచి వచ్చిన దరఖాస్తుల ను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో అర్జీలు (67) రాగా అందులో గృహ నిర్మాణ శాఖవి 29, ఇతర శాఖలవి 38 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో 2024-25వ సంవత్సరానికి సంబంధించిన అయిదవ తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించే పరీక్ష గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్, ఆర్డీవో రవి కుమార్, జిల్లా సంక్షేమాధికారి అక్కేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ , వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఆశన్న, జిల్లా పరిశ్రమల కేంద్రజీఎంఅధికారిపవన్‌కుమార్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
3
మంగళవారం | జనవరి 09, 2024 | www.navatelangana.com

పటేల్ కుంట చెరువులో గుర్రపు డెక్క తొలగింపు



నవతెలంగాణ-కాప్రా

నాచారం పటేల్ కుంట చెరువులో పెరిగిన గుర్రపు డెక్కను 25 మంది ఎంటమాలజీ సిబ్బంది సోమవారం తొలగించారు. గుర్రపు డెక్కతో నాచారంలో దోమల సమస్య తీవ్ర కావడంతో స్థానికులు అధికారులకు తెలిపారు. దీంతో ఎంటమాలజీ అధికారులు చర్యలు తీసుకున్నారు. త్వరలోనే హెచ్ఎంటీ నగర్ చెరువులోని గుర్రపు డెక్కను తొలగిస్తామని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, జంగం అశోక్, ఆశన్న, వాసు, కట్ట బుచ్చన్న గౌడ్, విష్ణు ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

● మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య



నవతెలంగాణ-కీసర

ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అధికారులను ఆదేశించారు. సోమవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీలో ఆన్‌లైన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ప్రజాపాలన దరఖాస్తులు ఆన్ లైన్ చేశారు? ఇంకా ఎన్ని ఆన్‌లైన్ చేయాల్సి ఉంది ? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉదయం, సాయంత్రం రెండు షిఫ్టుల వారీగా ఆన్ లైన్ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని కమిషనర్ రాజమల్లయ్యను ఆదేశించారు.

కాలనీలోని వీధుల గుర్తింపునకు బోర్డులు ఏర్పాటు



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ తిరుమలానగర్ కాలనీలో ప్రతి వీధిలోని ఇండ్లను సులువుగా గుర్తించేందుకు ఏర్పాటు చేసిన సైన్ బోర్డులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు సోమవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో ఏ పని ఉన్నా తన దృష్టికి తేవాలని సూచించారు. మంచినీరు, డ్రయినేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్స్ సమస్యలను పరిష్కారం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పి.మల్లేష్ గౌడ్, సెక్రటరీ అమరేంద్ర బాబు, ముత్యం వెంకన్న గౌడ్, చంద్రశేఖర్, శ్రీనివాస రావు, దాస్, రాజు, రఫీక్, జైపాల్ నాయుడు, మురళీకృష్ణ, శశికళ, కరుణాకర్, కార్యవర్గం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు శేఖర్ గౌడ్, నిస్సార్, అహ్మద్ ఘోరి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఓ ప్రయివేట్ కార్యక్రమానికి హాజరైన బండారి లక్ష్మారెడ్డి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న బాలికల కరాటే శిక్షణా తరగతులను వీక్షించారు. ఆయన వెంట స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, తదితరులున్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభ చూపాలని సహకార వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన అనుముల శ్రీకార్ అన్నారు. మండలంలోని చౌదరిగూడ గ్రామం విజయపురి కాలనీలోని రోటర్ డ్యాం ఇంటర్నేషనల్ పాఠశాల వార్షికోత్సవ (ఏనికెహచ్) వార్షిక సంబురాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మెన్ మందడి విజయసింహారెడ్డి, డైరెక్టర్ శ్వేతారెడ్డి, ప్రిన్సిపాల్ రూపారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం అనుముల శ్రీకార్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉందన్నారు. నేటి బాల బాలికలను తీర్చిదిద్దడంలో విద్యాలయాలు, ఉపాధ్యాయులు పాటుపడాలని పిలుపునిచ్చారు. టీఈఎఫ్ మాజీ డైరెక్టర్ ఎం. వాసుదేవ్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్క తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వారి యోగ క్షేమాలతో పాటు వారి మానసిక పరిస్థితిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు ఇష్టపడి చదివేల ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం ముఖ్యఅతిథులను పాఠశాల చైర్మెన్ విజయసింహారెడ్డి సత్కరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగారం మున్సిపల్ అభివృద్ధికి కృషి : చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్టు నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డులోని సింహపురి కాలనీలో మున్సిపల్ నిధులు రూ.20లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగారం మున్సిపల్‌లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పాలకవర్గం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ దివ్య దయాకర్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎల్లంపేట్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట్ గ్రామంలో సోమవారం మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కణితులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచి, చర్మ మోకాళ్ల నొప్పులు, నడుంనొప్పులు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, ఊపిరితిత్తులకి సంబంధించిన సమస్యలను పరిశీలించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 103 మందికి వివిధ వైద్య పరీక్షలు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల వెన్నెల రామకృష్ణుడు, వార్డు సభ్యులు, డాక్టర్లు శ్రేష్ఠ, సుమన, ఇమ్రాన్, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, నాగార్జున, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో ప్రజా పాలన దరఖాస్తుల వివరాలు

● మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా పాలన దరఖాస్తుల వివరాలను పూర్తి స్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో ప్రజా పాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం, యాసంగిపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన ముఖ్య కార్యదర్శి శాంత కుమారి, ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల కమిషనర్ డీఎస్ చౌహన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. నాన్ జీహెచ్ఎంసీ పరిధిలో 2,29,000 దరఖాస్తులు వచ్చాయని సీఎస్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రతిరోజూ 40వేల అప్లికేషన్లు ఆన్‌లైన్ డేటా అప్లోడ్ అవుతున్నాయని తెలిపారు. ఈనెల 6వ తేదీ నుంచి దరఖాస్తుల వివరాలను డాటా ఎంట్రీ ఆపరేటర్ల సమన్వయంతో ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్టు చెప్పారు. ఈ ప్రక్రియను ఈనెల 16వ తేదీలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారుల పర్యవేక్షణలో వివరాలు నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్డుల వారీగా దరఖాస్తు సంఖ్య, కులం, పుట్టిన తేదీ, ఆధార్, రేషన్ కార్డు, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా ఇతర వివరాలతో కూడిన ఆన్‌లైన్ ఫారంను దరఖాస్తు ఫారంలో ఉన్న ప్రకారంగానే నమోదు చేసే విధంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అవగాహన కల్పించినట్టు తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు నిర్దేశించిన సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సమన్వయంతో కృషి చేస్తామని చెప్పారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో విజయవంతంగా నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి ప్రశంసించారని సీఎస్ తెలుపుతూ, కలెక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు, రెవెన్యూ) విజయేందర్ రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

● మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ● కలెక్టరేట్‌లో ప్రజావాణికి 193 అర్జీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వర మే పరిష్కరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించా రు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియతో కలిసి 193 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాల న్నారు. నేటి ప్రజావాణికి మొత్తం 193 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారుల ను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'యూత్ ఫర్ సేవ చిగురు' పేరుతో .. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు



నవతెలంగాణ-మేడ్చల్

'యూత్ ఫర్ సేవా చిగురు' సంస్థ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలోని 3200 మంది విద్యార్థులకు కండ్లకోయ సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కల్చరల్ అకాడమిక్ స్పోర్ట్స్ పేరుతో వివిధ విభాగాలలో క్రీడా పోటీలను నిర్వహించారు. యువతలోని సేవా భావాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమ ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. వేయి మంది సాఫ్ట్‌వేర్ కంపెనీల నుంచి వివిధ కాలేజీల, యూత్ ఫర్ సేవా రెగ్యులర్ వాలంటీర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల అందరినీ ఒకచోట కూర్చోబెట్టి సహపంక్తి భోజనాలు పెట్టారు. అనంతరం వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు ఒకే వేదికపై బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీఏ. నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా డివిజన్ అభివృద్ధి : బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌ను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసి డివిజన్ రూపురేఖలు మారుస్తున్నామని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. డివిజన్‌లోని శ్రీ నగర్ కాలనీలో రూ.52 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్‌లోని బస్తీలలో, కాలనీలలో ప్రణాళిక బద్ధంగా సీసీ రోడ్లు వేయిస్తున్నామని తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ వల్ల జాప్యం జరిగిన సీసీ రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయిస్తున్నామని చెప్పారు. శ్రీ నగర్ కాలనీలో నూతన సీసీ రోడ్లు వేయిస్తున్నందుకు కాలనీ ప్రజలు కార్పొరేటర్ గీత ప్రవీణ్‌కు అభినందించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ రాజ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, బింగి శ్రీనివాస్, చేర్యాల శ్రీనివాస్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మహమూద్, శ్యామ్,బాలు, అమీన్, కాంట్రాక్టర్ పాండు, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్ తదితరులు పాల్గొన్నారు.

టీజీఎల్ఏ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విభాగం క్యాలెండర్‌ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కిషన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మబ్బు పరశురాం, ప్రధాన కార్యదర్శి జగన్, కోశాధికారి రవి, మేడ్చల్, రాష్ట్ర కోశాధికారి ఉపేందర్, జిల్లా విభాగం కమిటీ సభ్యులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

సుఖీభవ ఛాయ్ అవుట్ లెట్‌ను ప్రారంభించిన బండారి, బన్నాల



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ చౌరస్తాలో సుఖీభవ చాయ్ అవుట్ లైట్ (టీస్టాల్)ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో ముందుకు వెళ్లాలన్నారు. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురు చూడకుండా, ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా తన కాళ్లపై నిలబడాలని సూచించారు. స్వయం ఉపాధి కల్పించుకొని సుఖీభవ టీస్టాల్‌ను ఏర్పాటు చేసుకున్న బండి శ్రీధర్, యాప్రాల తరుణ్‌రెడ్డిలను అభినందించారు. నాణ్యమైన చాయిని ప్రజలకు సరసమైన ధరలకు అందించి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్ పిట్టల నరేష్, మహేందర్, జెట కిషోర్, నిరంజన్, శేఖర్, మహమూద్, చేర్యాల శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, షఫీ, హనీఫ్, గౌస్, అశోక్ చారి, పెద్ద ఎత్తున చిల్కానగర్, ఉప్పల్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'వీధి కుక్కల బెడద నివారణకు చర్యలు'

● నగరంలో వీధి కుక్కల దాడి సంఘటనలపై నగర మేయర్ విజయలక్ష్మి సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర ప్రజలను వీధి కుక్కల బెడద నుంచి సురక్షితంగా ఉంచడానికి జీహెచ్ఎంసీ పటిష్టమైన చర్యలు చేపడుతోందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్, వెటర్నరీ అధికారులు, వీధి కుక్కల బెడద, కుక్క కాటు నివారణకు ఏర్పాటైన హై లెవెల్ కమిటీ సభ్యులైన కార్పొరేటర్లతో మేయర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా వీధికుక్కల ప్రమాదాల నుంచి ప్రజలను రక్షించడానికి హై లెవెల్ కమిటీ సూచన మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వారి సూచనల మేరకు వెటర్నరీ శాఖ వీధి కుక్కలకు స్టెరిలైజేషన్, యాంటి బర్త్ కంట్రోల్ (ఏ.బీ.సీ) చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నగరంలో పలు చోట్ల వీధి కుక్కల దాడి సంఘటనలపై మేయర్ సమీక్షించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా విస్తృతంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వీధి కుక్కలకు రెగ్యులర్‌గా రేబిస్ వ్యాక్సిన్ అందించేందుకు వెటర్నరీ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జీహెచ్ఎంసీకి చుట్టు పక్కల ఉన్న 16 మున్సిపాలిటీలలో యాంటి బర్త్ కంట్రోల్ ఆపరేషన్స్‌కు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సర్కిల్ వారీగా ప్రతి రోజు ఎన్ని కుక్కలకు స్టెరిలైజేషన్ చేయడంపై రికార్డు చేసి ప్రజలకు వివరించాలని తెలిపారు. వీధి కుక్కలను కోసం ప్రత్యేకంగా షెల్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. శేరిలింగంపల్లిలో ఒక ఎకరం విస్తీర్ణంలో వీధి కుక్కలకు షెల్టర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వీధి కుక్కల బెడదపై వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని హై లెవెల్ కమిటీ సభ్యులు సూచించారు. ఈ విషయంలో జోనల్ వారీగా సమీక్షించాలని తెలిపారు. వీధి కుక్కల కోసం ఏర్పాటు చేసిన ఆరు సెంటర్లలో రెగ్యులర్‌గా పర్యవేక్షించాలని తెలిపారు. కుక్కలకు మంచినీరు, సమయానికి ఫీడింగ్ అందించాలని తెలిపారు. స్టెరిలైజేషన్ అనంతరం నాలుగు రోజుల పాటు వాటిని కేంద్రాల్లోనే ఉంచి తర్వాత విడుదల చేయాలని తెలిపారు. వీధి కుక్కలు గుంపులు గుంపులుగా సంచరించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మటన్, చికెన్ షాపుల నుంచి వచ్చే వ్యర్థాలను ఖాళీ స్థలంలో పారవేయకుండా డస్ట్ బిన్‌లో వేసే విధంగా అవగాహనతో పాటు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జోనల్ స్థాయిలో పని చేసే అధికారులు ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని అదే విధంగా వెటర్నరీ అడిషనల్ కమిషనర్ చీఫ్ ఎప్పటి కప్పుడు క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష చేసి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, కార్పొరేటర్లు సి.వి.రెడ్డి, శ్రవణ్, రాజశేఖర్‌రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్, పద్మావెంకట్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు, వెటర్నరీ డాక్టర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | జనవరి 09, 2024 | www.navatelangana.com

సీఐకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సీ.ఐ.పి శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, శరగడం నరసింగరావు, మహమ్మద్ గఫ్ఫార్, గంగి నాయడులు సోమవారం సీఐను కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా నూతనంగా నియమితులైన అభిలాష అభినవ్‌ను కూకట్‌పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబియ గౌసుద్దీన్, జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, మైనార్టీ సెల్ నాయకులు, సోమవారం కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు. నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలి

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్
- సర్వే నంబర్ 329 లోని అక్రమ నిర్మాణాలను కూల్చివెయ్యాలి
- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన సీపీఐ నేతలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ పరిధి గాజులరామరం డివిజన్ సర్వే నెంబర్ 329,326,342,307 లలో వెలిసిన అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేయ్యాలని నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమామహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మేడ్చల్ జిల్లా కాలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సీపీఐ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామరం డివిజన్‌లో గత నెల కొన్ని అక్రమ నిర్మాణాలు కూల్చివేశారని, కానీ అవి కొన్ని సర్వే నంబర్లో మాత్రమే కూల్చివేసి మిగతావి అలాగే ఉంచారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా సర్వే నెంబర్ 329 లో వెలిసిన ఒక్క అక్రమ నిర్మాణం కూడా కూల్చకపోవడం అధికారుల పనితీరు పై అనుమానాలకు తా విస్తుందన్నారు. ఆయా సర్వే నంబర్లలో వెలిసిన అన్ని నిర్మాణాలను ఎటువంటి పక్షపాతం లేకుండా వెంటనే కూల్చివేయ్యాలని కోరారు. ఇంకా ఆలస్యం చేస్తే మరింతమంది ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందని తెలిపారు. సర్వే నెంబర్ 307 మిథిలా నగర్‌లో కొత్తగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని కానీ మండల రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వివరించారు. సర్వే నెంబర్ 12 ను సర్వే నంబర్ 445 గా చూపి గతంలో రెవెన్యూ అధికారులు పాతిన బోర్డును తొలగించారని ఈ విషయం పై జిల్లా ఆర్డీవో, మండల తహసిల్దార్ లకు చెప్పినప్పటికీ చర్యలు శూన్యమని అన్నారు. గాజులరామరం వొక్షిత్ ఎన్‌క్లేవ్‌లో ప్రయివేట్ భూమికి అనుకోని ఉన్న ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేపించి అమ్మడం దారుణమని అట్టి అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బంధం చెరువు, కొత్త చెరువు, పరికి చెరువు కూడా అన్యాక్రాంతం అవుతుందని తెలిపారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వ భూమిని కాపాడి, కబ్జాలపై ఉక్కుపాదం మోపి ప్రజల కోసం వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడ వద్దని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు వి.హరి నాథ్ రావు,మండల కార్యదర్శి శ్రీనివాస్, సీపీఐ నాయకులు ఇమామ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖాన ఏర్పాటు చెయ్యాలి



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమామహేష్
- సీపీఐ, కాంగ్రెస్ నేతల ధర్నా

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
ప్రభుత్వ మరుగుదొడ్ల స్థలాలను కాపాడాలని కోరుతూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.అధికారుల, ప్రజాప్రతినిధుల అండదండలతో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు కాదేది అనర్హం అన్న చందంగా భూకబ్జారాయుడు యధేచ్ఛగా ప్రభుత్వ భూములను టార్గెట్ చేసి పాగా వేస్తున్నారని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమామహేష్ విమర్శిం చారు. మరుగు దోడ్ల స్థానంలో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ గురుమూర్తి నగర్ బస్తీ ఏర్పాటు చేసినప్పుడు బస్తి ప్రజల అవసరం కోసం గత 25 సంవత్సరాల క్రితం గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో గ్రామ నిధుల నుండి ప్రభుత్వ మరుగుదొడ్లు ఏర్పాటు చేసారని, కానీ కాలక్రమేణా ఆ మరుగుదొడ్లు నిరూపయోగంలో ఉండటం వల్ల స్థానిక నాయకులు ఆ స్థలాన్ని కబ్జా చెయ్యడం అన్యాయమన్నారు. అధికారులు కూడా ఎలా పట్టాలు జారీ చేసారని, వారు ప్రశ్నించారు.వీరికి కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ కార్యవర్గ సభ్యుడు వంగాల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర నాయకులు కె. ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ప్రజల సౌకర్యార్థం ఉన్న ప్రభుత్వ భూములన్నీ నాయకులు కబ్జాలు చేసారని, ప్రజలకు ఉపయోగపడ కుండా కొంతమందికే ఉపయోగపడిందని ఆరోపించారు. కానీ మరుగుదొడ్లను కూడా కబ్జాచేయడం దారుణమని వెంటనే బస్తీకి మంజూరైన ప్రభుత్వ నిధులు రూ. 18 లక్షలను మరుగుదొడ్ల ఖాళీ స్థలంలో బస్తీ దవాఖానను నిర్మించాలను డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోగకరమైనటువంటి బస్తీ దవాఖాన నిర్మించేంత వరకు బస్తీ ప్రజలతో కలిసి సీపీఐ పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.హరినాథ్ రావు, ప్రజా నాట్యమండలి అధ్యక్షుడు ఏ.ప్రవీణ్, ఉపాధ్యక్షులు చర్లపల్లి రాములు, మాజీ కౌన్సిలర్ పి.నర్సయ్య, సీపీఐ కార్యదర్శి యాకుబ్, సీనియర్ నాయకులు డి.యాదగిరి, ఖాదర్, ఇమామ్ స్థానికులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తా



- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజల సహాయ సహకారాలతో రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తానని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని సోమయ్య నగర్‌లో జరుగుతున్న భూగర్భ డ్రయినేజీ, రోడ్డు తదితర సమస్యలపై స్థానికులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని డ్రయినేజీ మంచినీటి పైప్ లైన్‌ల సమస్య వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తోక యాదగిరి, విట్టల్ ముదిరాజ్, ఈ.సతీష్, పెర్తి విట్టల్ ముదిరాజ్, పోకల్కార్ మనోజ్, సత్తిరెడ్డి, ముఖేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ముందు అభివృద్ధి .. తర్వాత రాజకీయాలు



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
కృతజ్ఞత యాత్ర రెండవ రోజులో భాగంగా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సోమవారం 132 డివిజన్ పరిధిలోని వెన్నెల గడ్డ, దుర్గా ఎస్టేట్స్, వసంత విహార్, హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ, బ్యాంక్ కాలనీ, వెంకటేశ్వర నగర్, శ్రీ రాఘవేంద్ర కాలనీ, వెంకటేశ్వర కాలనీ ఈస్ట్, వెంకటేశ్వర కాలనీ వెస్ట్, గణేష్ నగర్ హౌసింగ్ సొసైటీ నందు పర్యటిస్తూ ఆయా కాలనీల వాసులకు, సంక్షేమ సంఘ సభ్యులకు ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను మీ ఇంట్లోని వ్యక్తిగా భావించి అన్ని తామై ముందుండి పనిచేసి గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి, నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు ఎల్లవేళలా కృతజ్ఞుడనై ఉంటానని తెలియజేశారు. మీరు అందించిన ప్రోత్సాహం, ఇంతటి అఖండ మెజారిటీ ప్రజలకు ఇంకా ఏదో చేయాలనే నాలో మరింత బాధ్యతను పెంచిందన్నారు. నన్ను ఇంతటి మెజారిటీతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసేందుకే ఈ కృతజ్ఞత యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 132 డివిజన్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, కాలె నాగేష్, ఏసు, విజయ్ హరీష్, సంజయ్, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్‌లోని సోమవారం ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజలకు ఈ నూతన సంవత్సరంలో చేపట్టిన ప్రతీ పనిలో విజయం చేకూరాలన్నారు.





ప్రస్తుతం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి అభిలాష అభినవ్ నియామకమయ్యారు. శనివారం నాడు ఆమె పదవి బాధ్యతలను స్వీకరించారు. అంతకుముందు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షురాలు, జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమతను ప్రభుత్వం బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు మున్సిపల్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మమతను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్‌గా నియమించారు.
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో సేరి సతీష్ రెడ్డి, కూకట్‌పల్లి మాజీ అధ్యక్షులు కొమ్మిశెట్టి దినేష్, అరవింద్ రెడ్డి, రాజేష్, కూకట్‌పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ అనిల్ రెడ్డి, బోయిన్‌పల్లి డివిజన్ రాజు, కృష్ణ, ఫతేనగర్ డివిజన్ కృష్ణ బాలాజీ నగర్ డివిజన్ నహీం, అల్లావుద్దీన్‌మ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మార్వోను కలిసిన సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-సిటీబ్యూరో
మల్కాజిగిరి ఎమ్మార్వోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణను సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కమిటీ బృదం సోమవారం కలిసి శాలువాతో సన్మానించింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కార్యదర్శి ఎం.కృపాసాగర్ మాట్లాడుతూ నూతనంగా వచ్చిన మల్కాజిగిరి ఎమ్మార్వో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలాగే నివాస, ఆదాయ, కుల ధ్రువపత్రాలు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారందరికీ త్వరితగతిన సర్టిఫికెట్లు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పథకాల అమలుకు తగు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ స్థలాలను, పార్కులను పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బంగారు నర్సింగ రావు, సీఐటీయూ నాయకులు ఎస్ కే ఇమామ్, పాషా, సుమిత్ర కే.యాదగిరి, మూడవత్ కృష్ణమ్మ, మల్కాజిగిరి మహిళా సంఘం అధ్యక్షురాలు సోమనపల్లి నాగమణి పాల్గొన్నారు.

కూకట్‌పల్లి నూతన ఇన్‌స్పెక్టర్‌గా వెంకన్న



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గల కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ గా వెంకన్న పదవి బాధ్యతలను చేపట్టారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో సైబర్ క్రైమ్ ఇన్ స్పెక్టర్‌గా పనిచేస్తున్న వెంకన్నను సీపీ అవినాష్ మహంతి కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్‌గా నియమించారు. ఇంతకుముందు కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఇన్ స్పెక్టర్ వెంకటేష్‌ను సస్పెండ్ చేయడంతో వెంకన్నను కేపీహెచ్‌బీకి బదిలీ చేశారు.

నూతన సీఐకు శుభాకాంక్షలు తెలిపిన శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రావుని, బీఆర్ఎస్ కె.వి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్మ కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవిసింగ్ మిత్రబృందం శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్ కుమార్, సుదర్శన్ రావు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు, జోనల్ కమిషనర్‌ను అభిలాష అభినవ్‌ను (ఐఏఎస్) కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు.
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఆంగ్ల సాహిత్యానంద వేడుక



నవతెలంగాణ దుండిగల్
మైసమ్మగూడ లోని నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఆంగ్ల భాష పై ప్రావీణ్య సంపాదించేందుకు 'లిటరరీ యుఫోరియా' పేరిట కళాశాల ప్రాంగణంలో ఫెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూహెచ్ ఆంగ్ల భాష విభాగాచార్యులు డా.ఎస్ వీఎస్ఎన్ లక్ష్మి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కేవలం కోడింగ్ భాషలలో మాత్రమే కాకుండా ఇతర భాషలపై కూడా ప్రావీణ్యం సంపాదించాలన్నారు. తెలుగు భాష నుండి అంచలంచలుగా ఎదిగినటువంటి మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెండ్లలను ఉదాహరణగా తీసుకోవాలన్నారు. ఆంగ్ల భాష పై మక్కువతోనే వారు కవిత్వాల సహకారంతో కోడింగ్లపై పట్టు సాధించాలని, నేటితరం విద్యార్థులు కూడా వారిని ఆదర్శంగా చేసుకొని వారి భవిష్యత్తును బంగారు మాయం చేసుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల కార్యదర్శి జై త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఆత్మ విశ్వాస, పలు భాషలపై ప్రావీణ్యం పెంపొందించు కోవచ్చు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు కళాశాలలు మరెన్నో నిర్వహించాలని తెలిపారు. కమ్యూనికేషన్ లోపం ప్రస్తుతం విద్యార్థుల్లో ఎదురయ్యే సమస్య దాని అధిగమించేందుకు భాష ముఖ్యమని దానివల్ల కమ్యూనికేషన్ పెరుగుతుందని భవిష్యత్తులో ఎదురయ్య ఇంటర్వ్యూలలో చురుగ్గా పాల్గొనగలరని కళాశాల ప్రిన్సిపల్ డా. ఆర్ లోకనాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, పుస్తక సమీక్ష, చిత్ర వివరణ, విషయ చర్చ, బహిరంగంగా ఒక విషయంపై మాట్లాడడం,సెల్ఫ్ బి వంటి పోటు నిర్వహించారు. నగరంలోని పలు కళాశాలల నుంచి అనేకమంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ముఖ్య అతిథిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జే నర్సింహారెడ్డి, కళాశాల కార్యదర్శి జై త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి. ప్రిన్సిపల్ లోకనాథం, విభాగాధిపతి ప్రొ.సాయి కిరణ్మయి, కన్వీనర్ శైలజ రెడ్డి, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి



- అల్వాల్ ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్
అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అల్వాల్ సర్కిల్ ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల ఆదేశానుసారం సోమవారం సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఆయా శాఖలకు చెందిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను స్వీకరించారు. అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డివిజన్‌లలో నెలకొన్న స్థానిక సమ స్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులు వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఆయా పనులలో భాగంగా ఎదురవుతున్న సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు. అదే విధంగా సర్కిల్ పరిధిలో ఇప్పటికే చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలకనుగుణంగాత్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఈ.ఈ రాజు, ఏసీపీ సాంబయ్య, సూపర్డెంట్ స్వామి, ఆర్టికల్చర్ అధికారిణి ప్రవీణ, శానిటేషన్ సూపర్వైజర్ ప్రభాకర్, ఏ.ఈ లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వసతుల కల్పనే లక్ష్యం

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



నవతెలంగాణ-బాలానగర్
మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నమని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని న్యూ గౌతంనగర్‌లో ఇటీవల నిర్మించిన యూజీడీ పనులను ప్రారంభించి రోడ్డు పనులను జీహెచ్ఎంసీ ఏఈ పవన్‌తో కలసి పర్యవక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, దీనివల్ల బస్తీ రూపురేఖలు మారనున్నాయని అన్నారు. అనంతరం కాంట్రాక్టర్‌తో మాట్లాడి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూగర్భ డ్రయినేజీ పనులు పూర్తి కావడంతో, రూ.40 లక్షలతో నిర్మించ తలపెట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే లక్ష్యంగా నిధులను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందివ్వటమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సురేందర్ నాయుడు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నెల రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి సోమవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటానికి కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందన్నారు.గత ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనట్టు తెలి పారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దీపా దాస్ మున్సికి బడంగ్‌పేట్ మేయర్ శుభాకాంక్షలు



నవతెలంగాణ-బడంగ్ పేట్

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమితులైన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపా దాస్ మున్షిని టీపీసీసీ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సోమవారం గాంధీ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందచేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నామని, అందుకు అనుగుణంగా మీ పూర్తి సహాయ సహకారాలు ఉండాలని కోరారు. గత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేయటం వల్లనే ఓటమి పాలైనట్టు గుర్తు చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తు ప్రజా ధారణ పొందటానికి కృషి చేయాలని కోరారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాసగుప్త



నవతెలంగాణ- నాగోల్.

క్రీడలు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసాన్ని కలిగి స్తాయని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వైస్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. బి.యన్.రెడ్డి నగర్‌లో సుధాకర్‌రెడ్డి బ్యాడ్మింటన్ అకాడమీలో మూడు రోజులుగా జరిగిన సుధాకర్ రెడ్డి మెమోరియల్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ 2023లో గెలు పొందిన క్రీడాకారులకు సోమవారం బహుమతులు ప్రదాన ఉత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జీఎస్టీ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ కమిషనర్ పద్మశ్రీ, బ్యాడ్మింటన్ అసోసియేషన్ తెలంగాణ ఉపాధ్యక్షుడు వెంకట్రావుతో కలిసి గెలుపొందిన క్రీడాకారులకు మెమెంటోళ్లను అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న 300 మంది క్రీడాకారులు, 30, 35 ప్లస్ 40, 45 ప్లస్ 50, 55 ప్లస్, 60, 65 ప్లస్, 70 75 ప్లస్, ఏజ్ లిమిట్ తో పాల్గొ న్నారు. గెలిచిన క్రీడాకారులు.. 35 ప్లస్ లో (మెన్స్ సింగిల్స్ లో) మోహన్ సుబ్రహ్మణ్యం, మెన్స్ డబుల్స్ లో ఉదయ్ అండ్ మోహన్, ఉమెన్స్ సింగిల్స్ లో హరిత దండు, ఉమెన్ డబుల్స్‌లో మంజు అండ్ లీల గెలుపొందారు. 75 ప్లస్ మెన్ సింగిల్‌లో క్రీడాకారుడు రాజలింగం, మెన్స్ డబుల్స్ లో రాజలింగం, నరసయ్యలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో అతిథులు రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, యువీఎస్ బాబు , డీఎస్‌పీఏ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, భద్రాది బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు రవిబాబు, ఖమ్మం బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి ఉప్పల రెడ్డి, సంజీవ్ కుమార్, అడిషనల్ డీసీపీ, వరంగల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆఫ్ ది టోర్నమెంట్, డాక్టర్ సావిత్రిలు పాల్గొన్నారు.

బిర్లా మందిర్ వద్ద ఆటో పార్కింగ్ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ ఆటో యూనియన్



నవతెలంగాణ-ధూల్ పేట్

దేశ,విదేశాలనుండి బిర్లా ప్లానిటోరియం, బిర్లామందిర్ సందర్శనానికి కు వచ్చే టూరిస్ట్ లకు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న స్థానిక ఆటో డ్రైవర్లకు అధికారికంగా పార్కింగ్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ ఆటో యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సైఫాబాద్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐ.వినయ్ కుమార్‌లకు సీఐటీయూ అనుబంధ ఆటో డ్రైవర్స్ యూనియన్ నేతలు వినతి పత్రం అందజేశారు. ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమం సైఫాబాద్ పి.ఎస్ .పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు, పి.నాగేశ్వర్,ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.డి.అజీజ్ బాబా. బిర్లా మందిర్ ఆటో స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.డి. ఆస్లామ్,ఉమర్ ఖాన్,ఉపాధ్యక్షులు సయ్యద్ జబ్బార్ లు మాట్లాడుతూ.. గత 40 ఏండ్లుగా బిర్లా మందిర్, బిర్లా ప్లానిటోరియంకు వచ్చి వేళ్లే దేశ,విదేశీ టూరిస్ట్‌లకు తమ ఆటోలలో రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ పోలీసు అధికారులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించాలని, వెహికిల్ సంబంధించిన అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

పనులను సకాలంలో పూర్తి చేయాలి

- కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్



నవతెలంగాణ- నాగోల్

నూతనంగా నిర్మాణం చేపడుతున్న డ్రయినేజీ లైన్ పనులను నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్ అన్నారు. సోమవారం నాగోల్ డివిజన్‌లోని అరుణోదయ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 2లో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న డ్రయినేజీ లైన్ పనులకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ శంకుస్థాపన చేసిన డ్రయినేజీ పనులకు వెంటనే నిధులను మంజూరు చేసి నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక కట్టడాల నెలవు ఉస్మానియా ఆస్పత్రి



- గోడలపై చారిత్రక కట్టడాలు చిత్రీకరణ
- రోగులను ఆకట్టుకుంటున్న ప్రతిబింబాలు..

నవతెలంగాణ - ధూల్ పేట్

చారిత్రక కట్టడమైన ఉస్మానియా ఆస్పత్రి చారిత్రక కట్టడాల నెలవు. ఇదేంటని ఆశ్చర్యపోతున్నారా.. అవును అనిపించేలా చారిత్రక కట్టడాల ప్రతి రూపాలను కనబరుస్తున్నాయి. ఎంతో మంది ప్రమాదాలకు గురై చిరు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతూ, పరిస్థితి విషమించి. రోగులకు అధునాతన శస్త్ర చికిత్సలు తమదైన విధానంలో రోగులకు వైద్యం అందిస్తూ ప్రాణాలు పోస్తున్న ఉస్మానియా ఆస్పత్రి.. ఆ రోగులు వారి రోగానే మైమరిచిపోయేలా చారిత్రక కట్టడాలను ప్రతిబింబించారు. ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ బి నాగేందర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రోగులు మానసిక వికాసాన్ని పొందేందుకు కృషి చేస్తున్నారు. సువిశాల ప్రదేశం, ఎప్పటికప్పుడు పరిశుభ్రత, అత్యవసర రోగులపై వైద్యుల పర్యవేక్షణ శ్రద్ధ వహిస్తూ మెరుగైన వైద్యం అందిస్తూ పరిసరాల తిలకించి ఆస్వాదించేలా తీర్చిదిద్దారు. నగరంలోని చారిత్రక కట్టడాలను కేంద్రీకరించి కలబోసిన విధంగా చిత్రీకరించారు. ఒకే చోట చార్మినార్, హై కోర్ట్, సెవెన్ టంబ్స్, బిర్లా టెంపుల్, ట్యాంక్ బండ్ హుస్సేన్ సాగర్ బుద్ధ విగ్రహం, మక్కా వంటి వివిధ ఛాయ చిత్రాలు రోగులను ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రాలతో రోగులు వారి బేధాలు మరచిపోయి మానసికంగా సంతోషాన్ని ఆస్వాదిస్తున్నారని పలువురు వ్యక్తపరచడం విశేషం.



ప్రజావాణి ఫిర్యాదులను వారంలోగా పరిష్కరించాలి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- ఎల్‌బీనగర్ జోనల్ కార్యాలయంలో ప్రజావాణి



నవతెలంగాణ-ఎల్‌బీనగర్

పజావాణి సందర్భంగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వారంలోగా పరిష్కరించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు.జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలతో ఎల్‌బీనగర్ జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మేయర్ హాజరై ప్రజల నుంచి విన్నపాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తిరిగి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సర్కిల్, జోనల్ స్థాయిలో సోమవారం నుంచి ప్రారంభించినట్టు తెలిపారు. అదే విధంగా జనవరి 22న ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని మేయర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ విభాగంపై 9 ఫిర్యాదులు రాగా, స్ట్రీట్ లైట్స్ కోసం 2 ఫిర్యాదులు వచ్చాయి. అలాగే కుక్కలపై, ఇంజినీ రింగ్, శానిటేషన్‌పై స్థానికులు పిర్యాదు లు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 21 దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన అనంతరం తక్షణమే డి.సి లు టౌన్ ప్లానింగ్ శానిటేషన్ అధికారులతో మేయర్ సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు వచ్చిన ప్రతీ దరఖాస్తు విషయంలో వెంటనే తగు చర్య తీసుకొని నివేదిక సమర్పించాలని, ప్రతీ సంబంధిత అధికారికి మేయర్ సూచించారు. దోమల నివారణకు స్లమ్ ఏరియా లో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణకు గురైన తక్షణమే స్పందించి తగు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. కుక్కల స్టెరిలైజేషన్ సక్రమంగా జరుగుతున్నదో లేదో పరిశీలన చేయాలని వెటర్నిటీ అధికారులను ఆదేశించారు. ఈ విషయం పై ప్రతీ నెల జోనల్ స్థాయి లో కమిటీ సమావేశం అవుతుందని వెటర్నరీ అధికారి వివరించారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు వారి వార్డుల్లోని సమస్యల ను మేయర్ కు విన్నవించారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను మేయర్ ఆదేశించారు. జోనల్ కమిషనర్ పంకజం, ఎస్ఈ అశోక్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్ రావు, రజని, పున్ననాయక్ పాల్గొన్నారు.

చాంద్రాయణ గుట్ట నర్కి పూల్ బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో ప్రజావాణి

ధూల్ పేట్ : ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న సూచించారు. ఆయన పర్యవేక్షణలో సోమవారం చాంద్రాయణ గుట్ట నర్కి పూల్ బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజాల నుంచి పది ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజావాణిలో జోనల్ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆస్తి పన్ను, రోడ్లు, రోడ్డు విస్తరణ, వీధి దీపాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయన్నారు. అందిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ శ్యామ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ (వెటర్నరీ) డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ (యూ బి డి) అమీనా బీ, సంతోష్ నగర్ డిసీ నాగమణి, ఎఎంసీ రాజారావు, యూసీడీ డీపీఓ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.





చిత్రా లేఔట్ కాలనీలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్ చిత్రా లేఔట్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు, చిత్ర లేఔట్ కాలనీ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ హాజరై పాల్గొన్న మహిళలకు బహుమ తులు అందచేశారు. అయన మాట్లాడుతూ ప్రతీరోజు ఇంట్లో పనులు, కార్యాలయలకు వెళ్ళే మహిళలకు ఇలాంటి ముగ్గుల పోటీలు ఎంతో ఆనందాన్ని ఉత్తేజాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరా,సద్గుణ, వాణిశ్రీ, సబితా రెడ్డి, ప్రవీణ, శ్రీలత, రాజేశ్వరి, అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తిరుపతి రావు, కష్టా రెడ్డి, అంజలరావు పాల్గొన్నారు



ఎక్స్ క్రాస్ రోడ్ సినిమా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - చైతన్యపురి

కేదార్ శంకర్స్ ఎక్స్ క్రాస్ రోడ్ సినిమా పోస్టర్ ఆవిష్కరణను సోమవారం కొత్తపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్ ఎస్ఎస్ రాజులు ముఖ్యఅతిథిలుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేదర్ శంకర్స్ కాంబినేషన్‌లో గుడుగుండ్ల మహేష్ గుప్తా ఓ విభిన్నమైన పాత్రలో నటిస్తూ మార్చిలో రిలీజ్ కాబోతున్న సినిమాకు యూనిట్ కు, చిత్ర బందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సినిమా అత్యంత విజయవంతంగా నడవాలని, నటించిన వారందరికీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యాక్టర్ మాలిక్ బాబు, ఆప్పాజి అంబరీష్, ప్రసాద్, డీడీ శ్రీనివాస్,కో ప్రొడ్యూసర్స్ నాగేశ్వరరావు, ఇందిరా, బీఆర్ఎస్ నాయ కుడు దయాకర్ రెడ్డి, మొగుళ్ళపల్లి ఉపేందర్ తదితరులు హాజరయ్యారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

- హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ



నవతెలంగాణ-సంతోష్‌నగర్

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. సోమవారం యాకుత్ పురా నియోజకవర్గం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎడ్యుకేషనల్ కిట్స్‌ను (ఉర్దూ మీడియం ంగా ఆల్ ఇన్ వన్ బుక్స్ ను), మోడల్ పేపర్ లను ఉచితంగా సాలర్ - ఈ - మిల్లెట్ అలహాజ్ సుల్తాన్, అల్ ఇండియా మజ్లిస్ ఈ ఇట్టెమదుల్ ముస్లిమీన్ ఫౌండర్ అధ్యక్షులు సలావుద్దీన్ ఓవైసీ ఆధ్వర్యంలో దరుస్సలం కార్యాలయంలో విద్యార్థులకు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల ముఖ్య అతిథులుగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... విద్యార్థులందరూ ఉత్తమ ప్రతిభ కనబరచాలన్నారు. అటువంటి విద్యార్థులందరికీ తనవంతు సహాయం ఎప్పటికీ ఉంటుందని తెలిపారు. ఎంఐఎంతోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు.

ఘనంగా అక్షర స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ - హస్తినాపురం

అక్షర ఇంటర్నేషనల్ పాఠశాల వార్షిక దినోత్సవ వేడుకలను స్థానిక ఎల్బీనగర్‌లోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, పాఠశాల చైర్మెన్ జగన్మోహన్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గత సంవత్సరం పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాలను గుర్తు చేస్తూ ఆయన ప్రసంగిస్తూ.. ప్రతీ సంవత్సరం తమ పాఠశాలలో సరికొత్త విద్యా విధానాలతో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్నామని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు సాధించిన విజయా లను గుర్తు చేసుకుంటూ, ఈ కొత్త సంవత్సరం విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తల్లిదండ్రుల ఈ వేడుకలు ఘనంగా జరిగడం శుభ పరణామమని వారు తెలిపారు.

ఈ వేడుకలను ఉద్దేశించి ఇస్రో శాస్త్రవేత్త రఘునందన్ మాట్లాడుతూ నేడు ఇస్రో ప్రారంభించిన ఆదిత్య యల్ .వన్ మిషన్ హాల్ ఆర్బిట్ లోకి చేరుకోవడం హర్షించ దగిన విషయమన్నారు.విద్యార్థులు విద్యార్థి దశ నుంచే ఉన్నత శిఖరాలకు అందుకోవాలని దృఢనిశ్చయం ఏర్పరచుకోవాలని అలాగే ఆ ఉన్నత శిఖరాల చేరుకునే విధంగా వారు ప్రయత్నించాలని సూచించారు. అక్షర ఇంటర్నేషనల్ పాఠశాల 8 బ్రాంచ్‌లతో ఉన్నతమైన నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సి.ఈ.ఓ మదన్ మోహన్ రావు, పాఠశాల ఫైనాన్స్ డైరెక్టర్ రామారావు, పాఠశాల ప్రిన్సిపల్ రమణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ డిస్పెన్సరీ రీ ఓపెన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

శామీర్‌పేటలోని ఈఎస్ఐ డిస్పెన్సరీకి అద్దె చెల్లించకపోవడంతో యజమాని తాళం వేశారు. ఈ విషయంపై సంబంధిత సిబ్బంది సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి స్వయంగా డిస్పెన్సరీ వద్దకు వెళ్లి పరిశీలించారు. యజమానితో మాట్లాడి డిస్పెన్సరీని తెరిపించారు.



మానవీయకోణంలో వృద్ధాప్య పింఛన్లు ఇచ్చిన కేసీఆర్

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- సరూర్‌నగర్‌లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ఎల్బీనగర్/చైతన్యపురి

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి వృద్ధాప్య, వితంతు,వికలాంగుల పెన్షన్లను ఇచ్చారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సరూర్ నగర్ డివిజన్ పరిధిలో మంజూరైన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను సరూర్‌నగర్ మండల తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం లబ్దిదారులకు వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లను రూ.2 వేల నుంచి రూ. 4 వేల వరకు అందించారని, కొత్తగా ఒంటరి మహిళలకు, బోధకాల వ్యాధి వారికి, డయాలసిస్ రోగులకు కూడా పెన్షన్లు ఇచ్చారన్నారు. అదే విధంగా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లాల ద్వారా నీరు అందించామన్నారు. గతంలోనే మంజూరైన ఎన్నికల కోడ్ వల్ల కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులు అందించటం ఆలస్యం అయిందని, వెంటనే బ్యాంకుల్లో జమ చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. నూతన జంటలకు శుభాకాంక్షలు తెలిపి, ప్రజలందరికి నూతన సంవత్సర, ముందస్తుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి 16 వేల మందికి లబ్ది చేకూరిందని, సరూర్ నగర్,ఆర్‌కే పురం డివిజన్లలో 1800 మందికి అందించాం అన్నారు. ఇకముందు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందుకుంటారని ఆశిస్తున్నట్టు తెలిపారు.రెండు డివిజన్ల పరిధిలో వేయి డబుల్ రూమ్ ఇండ్లు అందించినట్టు చెప్పారు. తనను మూడోసారి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దయనంద్ గుప్తా ,యెగ్గే మల్లేశం, కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్, బీఆర్ఎస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, పార్టీ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, పార్టీ నియోజకవర్గ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, ఆర్కేపురం డివిజన్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు శ్యాంసుందర్ గుప్తా,కొండ్ర శ్రీనివాస్, అనురాధ ,స్వప్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ప్రశాంతత : సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట్ : నేటి సమాజంలోని యువతీ యువకులకు క్రీడలతోనే మానసిక ప్రశాంతతతో పాటు మనోధైర్యం కలుగుతుందని, క్రీడాకారులు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ గ్రామంలోని కే.ఎస్.ఆర్. క్రికెట్ మైదానంలో బీఆర్ ఎస్ నాయకులు టేకుల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జై కిసాన్ క్రికెట్ పోటీలను స్థానిక 10వ డివిజన్ కార్పొరేటర్ బద్రమోని రోహిణి రమేష్‌తో కలసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతి యువకులకు క్రీడలు ఎంతో అవసరమని, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. జన్మించిన ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుక వచ్చి ఆదర్శంగా నిలవాలన్నరు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ క్రీడలు మూడు రోజుల పాటు సాగుతాయని, క్రీడల్లో 9 జట్లు పాల్గొన్నాయని అందులో విజయం సాధించిన జట్లకు బహుమతులను అందజేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుర్మల్ గూడ గ్రామ మాజీ సర్పంచ్ టేకుల మల్లారెడ్డి, నాదర్ గుల్ రైతు సహకార సంఘం బ్యాంకు చైర్మెన్



మర్రి నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు సూర్ణగంటి అర్జున్,ఏనుగు రాంరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మర్రి జగన్ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, సీనియర్ నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, సంరెడ్డి వెంకటరెడ్డి, లిక్కీ కృష్ణారెడ్డి,ముత్యాల కష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
6
మంగళవారం | జనవరి 09, 2024 | www.navatelangana.com



జర్నలిస్టు నేత మాతృమూర్తి... బొడిగె ఊషమ్మకు పలువురు నివాళులు

నవతెలంగాణ-హైదరాబాద్ బ్యూరో

ఇటీవల మృతి చెందిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడిగె బసవపున్నయ్య మాతృమూర్తి బొడిగె ఊషమ్మ దశదినకర్మ సోమవారం హైదరాబాద్ వనస్థలి పురంలోని హుడా సాయినగర్ కమ్యూనిటీ హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, గీత కార్మికుల కార్పొరేషన్ మాజీ చైర్మెన్, టీజేఎఫ్ అధ్యక్షుడు పల్లె రవికుమార్, ఐజేయూ అధ్యక్షుడు కే. శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు విరాహత్ అలీ తదితరులు పాల్గొని బొడిగె ఊషమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. వీరితోపాటు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, వల్లాల జగన్, కార్యదర్శి ఈ. చంద్రశేఖర్, సలీమా, మాజీ సంపాదకులు వినయ్ కుమార్, హెచ్ యూజే కార్యదర్శి జగదీష్ తదితరులతో పాటు పలువురు జర్నలిస్టులు, సీపీఐ(ఎం) నాయకులు పాల్గొని నివాళులర్పించారు.



బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

- ఐద్వా గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఏ. పద్మ, కె.నాగలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు హర్షణీయమనీ, 11 మంది లైంగికదాడి నేరస్తులు 2 వారాల్లో జైలులో రిపోర్టు చేయాలని ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఐద్వా గ్రేటర్ హైద్రాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఏ. పద్మ, కె.నాగలక్ష్మి లు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

2002 లో గోద్రా అల్లర్ల సమయంలో బిల్కిస్ బానో కుటుంబ సభ్యులను,ఆమె 3 ఏండ్ల పాపను అతి కిరాతకంగా నరికి చంపి బిల్కిస్ బానో పై సామూహిక లైంగికదాడికి పాల్పడిన 11 మంది కిరాతకులను ఆగస్టు 15 2022న సత్ప్రవర్తన కలవారిగా పేర్కొంటూ క్షమాభిక్ష పెట్టి గుజరాత్ ప్రభుత్వం జైలు నుంచి విడుదల చేయడం సిగ్గుచేటన్నారు. ఇది మహిళల్లో తీవ్ర ఆందోళనకు దారితీసిందని వారు చెప్పారు.కానీ ఆర్ఎస్ఎస్,వీ హెచ్ పీ,భజరంగ్ దళ్ కార్యకర్తలు వారి విడుదలతో సంబరాలు చేసుకొని వారిని పూలమాలలతో సత్కరించి వారికి మిఠాయిలు తినుపించుకుంటూ బయటికి తీసుకురావడం వారి మనువాద భావజాలాన్నీ, వారి మహిళా వ్యతిరేక విధానాలనూ బట్టబయలు చేసిందని అన్నారు. ఇది ఏ సంస్కృతో బీజేపీ వారు చెప్పాలని అన్నారు.ఇప్పుడు జస్టిస్ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ లు గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని కొట్టివేస్తూ నేరస్తులను తిరిగి జైలుకు వెళ్లాలని తీర్పు నివ్వడం చాలా ముదావహమని వారు తెలిపారు. ఈ చారిత్రాత్మక తీర్పును ఇచ్చిన ఇద్దరు జడ్జీలకు ఐద్వా నగర కమిటీ అభినందనలు తెలుపుతోందన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు గడువు పొడిగింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా దూరవిద్య పది, ఇంటర్ ప్రత్యేక ప్రవేశాల గడువును ఈనెల 11వ తేదీ వరకు పొడిగించినట్టు హైదరాబాద్ డీఈవో ఆర్. రోహిణి, కో-ఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేటి నుంచి మూడు రోజుల పాటు టెన్త్, ఇంటర్ ప్రవేశాల కోసం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాల కోసం విద్యార్థులు సమీపంలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాలు గల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాల్స్‌ను లేదా జిల్లా డీఈవో కార్యాలయ పక్కనే ఉన్న దూర విద్యాకేంద్రంలో సంప్రదించాలని వారు సూచించారు.



మాజీ ఎమ్మెల్యే కే.ఎల్.ఆర్. ను మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగుడలోని ఆయన స్వగ్రామంలో కాంగ్రెస్ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి మర్యాద పూర్వకంగా కలసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.
నవతెలంగాణ-బడంగ్‌పేట్

టీపీఆర్‌పీఏ 2024 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హెచ్ఎంటీ హిల్స్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు కె.ఎస్.ఆర్ మూర్తి, హెచ్.బి.ఎస్ ఉపాధ్యక్షులు సత్యనారాయణ చేతుల మీదుగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ వాల్ క్యాలెండర్ ను ప్రధాన కార్యదర్శి గోపీచంద్, కోశాధికారి ప్రసాద్ లు ఆవిష్కరిం చారు. సోమవారం హెచ్.ఎం.టి హిల్స్ కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఏరియా కమిటీ అధ్యక్షులు ఎల్.డి ప్రసాద్ అధ్యక్షత వహించారు. అంతకుముందు కూకట్‌పల్లి ఏరియా కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్. శంకర్ అతిథులను స్టేజి మీదకు ఆహ్వానించారు. వక్తలు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను కేంద్ర ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు, పి సత్తయ్య, వెంకట్ రామ్ రెడ్డి, హనుమంతరావు, ఆంజనేయులు, వీరయ్య, లక్ష్మి నరసయ్య, కే బి చారి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ORDER 21 RULE 66 OF CPC
IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT SRIKAKULAM.
E.P.32 /2018 in A.R.C.104/2015

Between:- **M/s Shriram City Union finance ltd** having its Registered office at 111, Angappa Naiken Street, Chennai, and having its Administrative office At 3-6-478, 4th floor, Anand Estates Liberty road Himayath Nagar, Hyderabad, having its branch Office at Rajam represented by its GPA Sri. K.V.Ramana, Now Represented by its GPA Holder Sri. K.Vasu ...Decree Holder.

And:-
1.MOGADALA SATYARAO (DIED)
2.MOGADALA SATISH
3.MOGADALA ANASUYA
4.MOGADALA SRIKANTH
5.SETTY SANTHOSHI
(EA No 553/2022 LRS Petition Allowed Dated On 16.02.2023 The J.Dr No 2 to 5 were added as LRS of the deceased J.Dr No 1) ...Judgment Debtors.

To,
R-4: Mogadala Srikanth, S/o late Mogadala Satya Rao, Sadbhav Engineering ltd, D.No 7-1-636/12, Plot No 12, Erragadda, Model Colony, ESI, Hyderabad.

Please Take notice that the above Execution Petition is posted for your Sale notice and that you are hereby appear before the Honourable court of the Principal District Judge, Srikakulam on **22-01-2024 AT 10-30 A.M** personally or through Advocate. If you fails to appear the matter will be decide exparte.

MANCHU JANARDHANA RAO
ADVOCATE,
SRIKAKULAM, CELL NO: 9849178948

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT
AT: L.B.NAGAR
A.S.No.64 OF 2019

Between:
Sri B.Narasimha @Narsing Rao & 2 others ...Appellants
And
Smt.C.Sulochana & others ...Respondents

To,
1.Smt.M.Vanitha W/o.Sri.M.Raju Aged about 44 years, Occ: House wife, R/o.H.No.4-28, Raidurgam Village, H.S.Darga Golconda, Ranga Reddy District-500008(R-4)
2.Sri.Ravi Saripella S/o.Sri.S.S. Ramachandram, Aged about 60 years, Occ: Business, R/o.Plot No. 113, Kakateeya Nagar,Hyd (R-5)

NOTICE

Take Notice that the appellants have filed the above Appeal A.S.No.64 of 2019 against the respondents. The Hon'ble Court was pleased to order for publication of this Notice for your appearance in the above appeal and the matter is posted **to 02.02.2024 at 10.30 a.m.** and therefore you may appear before this Hon'ble Court either in person or through your authorized Counsel, if the appearance is not made on your behalf by yourself or your counsel or by someone by law authorized to act for you in this appeal it will be heard and declared in your absence.

(BY ORDER OF THE COURT)
A.SURENDER RAJ,
N.GANGADHAR
A.PRATAP REDDY,
S.JAYASUDHA DEVI,
Advocates.
D.No.11-13-1325, Road No.4A, Margadarshi Colony, S.R.K. Puram. Saroornagar, Hyderabad-500 102,Cell: 9010818890

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DIST. JUDGE, R.R.DIST.
AT: L.B.NAGAR
I.A.No. 893 OF 2022
IN
O.S.No. 1000 OF 2022

Between:
Smt.Amba Bai ...Petitioner/Plaintiff
And
Smt.Heera Bai & others .. ...Respondents/Defendants
And
Smt.A.Alekhya Reddy & another ...Proposed Respondents /Defendants

Sir,
To
Kadire Vikram Kumar S/o.K.Srihari aged 50 years, Occ: Business R/o.H.No.8-2-686/7/7, NBT Nagar, Banjara Hills, Hyderabad.

Please take notice that the plaintiff in above suit filed a suit for partition and separate possession in respect of suit schedule land, the defendant No.1 sold the lands vide AGPA with possession in favour of **Smt. A.ALEKHYA REDDY W/o A.Venu madhav Reddy** under register instruments bearing document No. 6633/2015 **on 28th May 2015** alienating the part of the suit scheduled land i.e.Sy.No.22 Adm. Ac. 1-00gts. Sy.No 45/A/1, Adm..Ac. 0-09gts, Sy.No 46/A/2 Adm..Ac. 0-10gts, Sy.No 47/A/2 Adm..Ac. 0-04gts, Sy.No 48/2 Adm.. Ac.0-12 gts, Sy.No 58/A/2 Adm.. Ac.0-17gts, and Sy.No 64/A/2 Adm.. Ac. 0-14gts, totally Adm.Ac.02-26 gts. Situated at Janwada (V), Shankar pally (M), R.R.District, in turn the said AGP holder sold the above lands in your favour under register sale deed vide document No. 10551/2015 Dt.**19-08-2015**, the plaintiff filed an application for impleading your vendor and you as defendants in above suit vide IA No.893 of 2002. The Hon'ble Court was pleased to issue paper publication for your appearance in above case vide IA No.664 of 2023. Therefore, you are hereby informed that you appear before Hon'ble IX Addl. Dist.Judge, R.R.Dist.at LB Nagar, **on 25.01.2024 at 10.30 a.m.** failing which the matter will be decided in your absence.

//By Order of Court//
S.Satyanarayana Reddy
Advocate
H.No.3-5-32/C,Keshavanagar Colony, Hyderguda, Rajendra nagar, R.R.Dist. 500048. T.S. Cell : 9849955217

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE - CUM- VIII AMM; RANGAREDDY DISTRICT AT : KUKATPALLY
OS.NO. 733 OF 2023

Between :
BANK OF BARODA, Madhapur Branch ....Plaintiff
Vs
RAJESH GOUD YERUKALA & ANOTHER .....Defendant

To
1. Rajesh Goud Yerukala S/o Ganesh Goud Yerukala Age 33 years, Occupation Serivce r/o.H.No. 1-54, Tarananathipet, Hayathnagar, Rangareddy District - 501505
2. Vinod Goud Vaddepally S/o Papayya age 33 years r/o H.No.4-106, Tarananathipet, Hayathangar, Rangareddy District - 501505

Take notice that the above named Plaintiff bank has filed suit for recovery of Rs.1,76,796/- against you. The Suit stands posted to **30/01/2024 for your appearance and filing written statement. You are required to appear and file written statement on 30/01/2024 at 10.30 a.m.** In default, the suit will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
D.R.KULKARNI
Advocate
1-8-1224 , LIG, Baghlingampally, Hyderabad - 500044
Mobile No. 9849814411

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS
AT: HYDERABAD
O.S.No. 223 of 2021

Between:
M/s.SUMAN PLYWOOD, Rep by it's Partner Sri.M.Surender Kumar S/o M.Puskerlal, # 5-5-683, Goshamahal, Hyderabad-500 012 ...Plaintiff
AND
Sri.A.JAIDEV, Proprietor Wood Links Interior Decorators #6-2-112 /2, New Boiguda, Secunderabad-500 003 ...Defendant

To
Sri.A.JAIDEV, Proprietor Wood Links Interior Decorators #6-2-112 /2, New Boiguda, Secunderabad-500 003

Please take notice that Sri.A. JAIDEV, Proprietor Wood Links Interior Decorators filed Summary Suit O.S.No.223 of 2021 under Order XXXVII of the Code of Civil Procedure, 1908, on the file of the Hon'ble X Addl Junior Civil Judge Court City Civl Courts at Hyderabad for recovery of **Rs.3,11,987/-** and Interest. The suit **to 24.01.2024 at 10.30 am** before the above Hon'ble Court for your appearance and defence if any. Please attend the Hon'ble Court **on 01.02.2024 at 10.30 am** either in person or through an Advocate, failing which you will be set-exparte and the Appeal will be heard in your absence..

//BY ORDER OF THE COURT//
G.BHASKARA REDDY
Advocate
Aaradhya Kuteer, H.No.5-67/10, Sai Mahadev Nagar Parvathapur, Medipally Hyderabad-500098 Cell:9848126553

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT:
AT: KUKATPALLY
I.A.No. 406 of 2018 and I.A.No.407 of 2018
In
O.S. No. 416 of 2018

Between:
M/s.MAHATHI INFRASTRUCTURES COMPANY & another ...Plaintiffs
Vs
Shivangula Surekha & 37 Others ...Defendants

To,
R4.Mr.M.D.Shakir S/o.MD.Habeeb, aged about 53 years,Occ:Business R/o 8-3-167/26/A, B/H Gokul Theatre,Erragadda,Hyderabad,T.S.
R5.M.Parvathi W/o Sri.M.V. Bhaskara Rao aged about 76 yrs, Occ: Housewife R/o.H.No.242, Lane No.1, Street No.6, Teachers' Colony, East Marredpally, Secunderabad, T.S.
R6.Smt.N.Veera Raghavulu W/o Sri.N.Satyanarayana Murthy, aged 64 years, Occ: House wife, R/o.H. No.8-2-674/8/2/23, A/15, A/C2, Landmark Enclave, Road No.13-A, Happy Valley, Banjara Hills, Hyderabad-34,
R13.Sri.Kavali Ashok Yadav S/o Sri Kavali Ramchandraiah, aged about 31 yrs, Occ: Business, R/o H.No.8-2-310/150/A, Road No.14, Nandi Nagar, Banjara Hills, Hyd
R23.Shaik Khaja Mohiuddin, S/o Shaik Shareefuddin, aged about 53 yrs, Occ: Business, R/o.H.No. 13-4, Nimala Kamalasan, Raman thapuram, Flat.No.506, Amberpet, Hyderabad.
R25.Smt.I.Divya W/o.Sri.Vijaya Krishna Reddy, aged about 34 yrs Occ: Housewife, R/o.H.No.8-2-46 5, Flat No.3, Studio Syalamore Apartments Road No.4, Jubilee Hills, Hyderabad, T.S. ...Respondents/Defendants

Madam/Sir,
Please take notice that the above named plaintiffs filed the above suit for Declaration and consequential injunction and I.As for not to alienate and not to interfere in respect of suit schedule properties situated at Kondapur Village against all of you. Since you have avoided to take the notices and summons in the above suit, the Hon'ble Court was pleased to order substituted service of notices and summons by way of publication in the newspaper. The said case stands posted **to 25-01-2024** for your notice.
Therefore, please make it to be convenient to present **on 25-01-2024** before the above Court **at 10-30 A.M.** either in person or through an Advocate to defend your claim if any. Otherwise the matter will be heard and decided in your absence.

(BY ORDER OF THE COURT)
M.VITTAL
ADVOCATE
Flat No.102, Aditya Silicon Heights,Tellapur, R.C.Puram, Sangareddy-502 032. Cell No.9848110808.

IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE
SANGA REDDY DISTRICT
AT:SANGA REDDY
O.S.NO.495/2022

Between:
Gadde Sri Venkata Satya Siva Prasad ...Plaintiff
AND
D1) GSVSSPrasad,S/o.G.Sreedhar Rao,
D2) M.V.Narayana Rao S/o.M.Sesha Rao. Aged About 58 years Occ:Business, R/o MIG 214 KPHB COLONY,Hyderabad.
D3) The Joint Sub-Registrar II R.O.SangaReddy
TO
M.V.Narayana Rao S/o.M.Sesha Rao.
Aged About 58 years
Occ:Business, R/o MIG 214 KPHB Colony, Hyd. ...Defendant
NO.2

NOTICE

Please take notice that the Plaintiff filed the above Suit for Declaration to Declare the Agreement of Sale cum GPA (with possession) bearing Docum ent No.6401/2006 as null and void where in the Hon'ble Court ordered to take out substituted service by way of publication and posted to 23-01-2024 for your appearance.

B.KOTESWARA RAO
ADVOCATE
Plot no.52,S T R Residency
B K Guda ,Hyderabad-500038
Cell:9052496565
9642661188

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE
AT: SANGAREDDY
O.S.NO.99 OF 2019

Between:
Poola Ram Mohan ...Petitioner/Plaintiff
AND
P.Venugopal and others ...Respondents/Defendants

NOTICE

To,
1)G.Rajender S/o.Rajanna, Aged about 49 years, Occ: Business, R/o.H.No.8-54/8, Muthangi Village, Patancheru Mandal, Sangareddy.
2)Basamgari Bhoopal Reddy S/o. Narayana, Aged about 46 years, Occ:Business, R/o.H.No.5-8-129/ B/1, Shanthi Nagar, Sangareddy.
3)Chilvari Sathyanarayana S/o. Not known to plaintiff, Aged about 51 years, Occ: Business, R/o.H.No.1-3/3, Pragathi Foot ware Products, Muthangi Village, Patancheru Mandal, Sangareddy.

Take Notice that the above named plaintiff Poola Ram Mohan filed the above suit for declaration, recovery of possession and mandatory injunction in respect of the suit schedule property on the file of the Hon'ble Senior Civil Judge, at Sangareddy against you. That the above case is posted **to 26/02/2024** for your appearance and you make it convenient and appear before the Hon'ble Senior Civil Judge, at Sangareddy **on 26/02/2024 at 10.30 A.M.** by in person or through Advocate to represent the case or else you will be set exparte and the case will be decided in your absence.

//By Court Order//
G.Hanumantha Reddy
Advocate, Sangareddy

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE
AT SANGAREDDY
O.S.NO.100 OF 2019

Between:
G.Sridhar ...Petitioner/Plaintiff
AND
P.Venugopal and others ...Respondents/Defendants

NOTICE

To,
1)P.Venugoal S/o.P.Raghavaiah, Aged about 70 years, Occ: Managing Director, Pardha Real Estates, Ltd., R/o.301, Rukmini Enclave, D.K.Road, Ameerpet, Hyd-500016
Now resident at 302, Sneha Residency,B.K.Guda,Hyd-16
2)Bathini kameshwar Rao S/o. Late Bathini Narasaiah, Aged about 62 years, Occ: Agriculture, R/o.Flat No.503, Rajuluthra Towers, Vivek Nagar, Kukatpally, Hyd-500072
3)Pondicheri Ravi Kumar S/o.late. P.Velayudham, Aged about 48 years, Occ:Pvt. Service, R/o.Flat No.205, Block-1, Phase-3, Janapriya Shelters, Doveton Bolaram, Secunderabad - 500010.

Take Notice that the above named plaintiff G.Sridhar filed the above suit for declaration, recovery of possession and mandatory injunction in respect of the suit schedule property on the file of the Hon'ble Senior Civil Judge, at Sangareddy against you. That the above case is posted **to 26/02/2024** for your appearance and you make it convenient and appear before the Hon'ble Senior Civil Judge, at Sangareddy **on 26/02/2024 at 10.30 AM** by in person or through Advocate to represent the case or else you will be set exparte and the case will be decided in your absence.

//By Court Order//
G.Hanumantha Reddy
Advocate, Sangareddy

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT
AT: HYDERABAD
E.P.NO. 344 OF 2022
IN
ABR/CF.NO. 327 OF 2017

Between:
M/s.SHRIRAM CHITS PVT LTD.(Shivram)Branch **...DECREE HOLDER**
AND
K.Sandeep Reddy & OTHERS **...JUDGMENT DEBTORS**

TO,
4.Mr.Sai Kiran. S/o.Rajesh, Aged About 29 Yrs, R/o.H.No:2-2-185/ 24/72/A/1. Mallikarjuna Nagar, Amberpet, Hyderabad. Occ: Police Constable, PC-1887, O/o.Govt. of Telagana Police Department, City Police Wing, Goshamahal. Hyd **...JDR.NO.4**

Please take notice that the above E.P. is filed for you for recovery of **Rs.3,65,564/-**(Rupees Three Lakhs Six Five Thousand Five Hundred Sixty Four Only) and the same posted **to 30-01-2024** for your appearance in the Court **at 10.30 A.M.** if you fail to attend the court on that day the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
Sri.M.Chandra Shekar
Sri.M.Shiva Shekar
Advocates
H.No:11-3-604/191. Parsigutta. Secundrabad-500061. Cell No. 9030676122

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt.Deepa Jaiswal, W/o. Raghunath Prasad Jaiswal** approached our client for finance and accepted to deposit her title deeds in respet of her property i.e. **All that the house bearing No.2-5-239/A, (PTIN No.1030211558), admeasuring 120.Sq.yards or equivalent to 100.33 Sq.mtrs, having its plinth area of 600 Sq.feet, with Roof of R.C.C., Situated at Ward No.2, Block No.5, Gramakantam, Nuvvula banda, Nagole, under GHMC, Hayathnagar Circle, Uppal Mandal, Medchal Malkajgiri District and Bounded as follows:**
NORTH: Jahangiramma, H.No.2-5-238,**SOUTH:**Sujatha,H.No.2-5-240
EAST:25 Wide Road
WEST: Ganesh, H.No.2-5-273
towards security for the loan availed by her. If any person or persons having any claim, riglit, title or interest in the above said property may approach the undersigned within **7 days** from the date of this publication or else our clinet will proceed with the transaction

S.SRINIVAS RAO
A.SUPRIYA
ADVOCATES
H.No.2-19-79/A/10/A. Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039
Cell: 9948104019

IN THE COURT OF THE V SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT,
AT: HYDERABAD
O.S.No. 538 OF 2023

Between:
Smt P Vijaya Lakshmi & Others ...Plaintiffs
AND
The Tahsildhar,Himayath Nagar Mandal & Others ...Defendants

To,
All concerned ...Defendant No.3

NOTICE

Please take notice that the above named Plaintiffs have filed the above suit against the Defendants for Declaration to declare the Plaintiffs are the legal heirs of **Late Pinninti Malla Reddy** in respect of the suit schedule property mentioned hereunder and same is posted **to 05-02-2024** for objections of the Defendant No.3. If any person or persons have any objection, right, claim, title or interest over the suit schedule property on behalf of the Defendant No.3 may appear before the above mentioned court **on 05-02-2024 at 10:30.A.M.** through person or their advocate, otherwise the Hon'ble Court may be pleased to pass an appropriate order in the above case.

SCHEDULE PROPERTY -1

All that Flat at MIG-II, Block No.20, Flat No.11 bearing Muncipal No.1-8-1/B20/F11, Bagh Lingampally, Himayath Nagar Mandal, Hyderabad admeasuring 687.29 sq feet of constructed area along with undivided share of land admeasuring 44.10 sq yards is bounded by:
NORTH:: Block No.20/Flat No.10
SOUTH: Open to Sky,
EAST: Open to Sky
WEST: Block No.20/Flat No.12

SCHEDULE PROPERTY -II

All that house bearing No.3-10-20/15/1 on Plot No.35 Survey No. 34/1 and 34/3, Ramanthapur, Uppal Mandal Medchal-Malkajgiri District admeasuring 266 sq yards along with 1500 sq feet of constructed area and bounded by:
NORTH:30 feet vide road
SOUTH: Plot No.31
EAST: Plot No.36
WEST: Plot No. 33 & 34

(BY ORDER OF THE COURT)
Dr.S.BABU
ADVOCATE
MIG- II, BLOCK-27, FLAT NO. 4, BAGH LINGAMPALLY, HYDERABAD,500044.Cell:9849071105

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE
AT: SANGAREDDY
O.S.NO. 100 OF 2019

Between:
G.Sridhar ...Petitioner/Plaintiff
AND
P.Venugopal and others ...Respondents/Defendants

NOTICE

To,
1)G.Rajender S/o.Rajanna, Aged about 49 years, Occ: Business, R/o.H.No.8-54/8, Muthangi Village, Patancheru Mandal, Sangareddy.
2)Chilvari Sathyanarayana S/o.Not known to plaintiff, Aged about 51 years, Occ: Business, R/o.H.No.1-3/3, Pragathi Foot ware Products, Muthangi Village, Patancheru Mandal, Sangareddy.

Take Notice that the above named plaintiff G.Sridhar filed the above suit for declaration, recovery of possession and mandatory injunction in respect of the suit schedule property on the file of the Hon'ble Senior Civil Judge, at Sangareddy against you. That the above case is posted **to 26/02/2024** for your appearance and you make it convenient and appear before the Hon'ble Senior Civil Judge, at Sangareddy **on 26/02/2024 at 10.30 AM** by in person or through Advocate to represent the case or else you will be set-exparte and the case will be decided in your absence.

//By Court Order//
G.Hanumantha Reddy
Advocate, Sangareddy

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE
AT: SANGAREDDY
O.S.NO. 99 OF 2019

Between:
Poola Ram Mohan ...Petitioner/Plaintiff
AND
P.Venugopal and others ...Respondents/Defendants

NOTICE

TO,
P.Venugoal S/o.P.Raghavaiah, Aged about 70 years, Occ: Managing Director, Pardha Real Estates, Ltd., R/o.301, Rukmini Enclave, D.K.Road, Ameerpet, Hyd-500016 Now resident at 302, Sneha Residency,B.K.Guda, Hyd-500016

Take Notice that the above named plaintiff Poola Ram Mohan filed the above suit for declaration, recovery of possession and mandatory injunction in respect of the suit schedule property on the file of the Hon'ble Senior Civil Judge, at Sangareddy against you. That the above case is posted **to 26/02/2024** for your appearance and you make it convenient and appear before the Hon'ble Senior Civil Judge, at Sangareddy **on 26/02/2024 at 10.30 A.M** by in person or through Advocate to represent the case or else you will be set exparte and the case will be decided in your absence.

//By Court Order//
G.Hanumantha Reddy
Advocate, Sangareddy

IN THE COURT OF THE HON'BLE 1ST JUNIOR CIVIL JUDGE-CUM- XIV ADDL METROPOLITAN MAGISTRATE: AT HAYATHNAGAR (R.R.DISTRICT)
O.S.NO. 933 OF 2023

BETWEEN:
1. RADHA SAVANT, wife of LATE GYANESHWAR RAO SAVANT @ GAYNESHWAR RAO SAVANT, aged about: 54 years, Occ: Household, R/O H.No.4-13-58, Plot No.248, Huda Sai Colony, Vanasthalipuram, Hayathnaggr, Kv Ranga Reddy, Telangana State - 500 070.
2. VIGNESHWAR SAVANT son of LATE GYANESHWAR RAO SAVANT @ GAYNESHWAR RAO SAVANT, aged about 35 years, Occ: Private Service, R/O H.No.4-13-58, Plot No.248, Huda Sai Colony, Vanasthalipuram, Hayathnaggr, Kv Ranga Reddy, Telangana - 500 070.
3. PREETHI SAVANT Daughter of LATE GYANESHWAR RAO SAVANT @ GAYNESHWAR RAO SAVANT, W/o Aged about: 33 years, Occ:Private Service, R/O Plot No.456, Road 1C, Reddy's Avenue, Nizampet, Medchal-Malkajgiri,Telangana - 500 090.
4.VISHNU SAVANT S/O LATE GYANESH WAR RAO SAVANT @ GAYNESHWAR RAO SAVANT, aged about 31 years, Occ: Private Service, R/O H.No.4-13-58, Plot No.248, Huda Sai Colony, Vanasthali puram, Hayathnaggr, Kv Ranga Reddy, Telangana State - 500 07. ... Plaintiffs
AND
1. The Tahsildhar/Mandal Revenue Officer, O/o Hayathnagar Mandal, Hayathnagar, Kv Ranga Reddy District, Telangana - 501 505.
2. ALLCONCERNED ...Defendants
To
All Concerned (Defendant No.2)

This is to inform to General Public that the Plaintiffs instituted the above said suit seeking to declare them as their status as wife, children of deceased Late LATE GYANESHWAR RAO SAVANT @ GAYNESHWAR RAO SAVANT. If any person/s having any adverse claim may appear in person or through counsel before above said Hon'ble Court on 22/01/2024 at 10.30 a.m. failing which the matter shall be heard and decided on merits as per law.

//BY THE ORDER OF THE COURT//
M/s ENNU RAVINDER,
J. RANGA RAO,
ADVOCATES,
O/at Plot No.221, Satyanagar Colony, Kothapet, Hyderabad - 500 035.
Mobile: 9908120358
Counsel for Plaintiffs

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri.G.Anjaneyulu, S/o. Late Bhagavanth,** approached our client for finance and accepted to deposit lie title deeds in respet of his property i.e., **All that the house bearing No.3-46/1/4/110, PTI No.1119914472, in Gramakantam, admeasuring 160 Sq.yards or equivalent to 133.76 Sq.mtrs, having its plinth area of 471 Sq.feet A.C.C., Situated at Kesha vanager, Gowlidoddi, Gopanpally, Serilingampally Mandal and Municipality, under GHMC, Ranga Reddy District and Bounded as follows:**
NORTH:H.No.3-46/1/4/109
SOUTH:H.No:3-46/1/4/111
EAST:20 feet Wide Road
WEST:8 ft Wide Road
towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within **7 days** from the date of this publication or else our clinet will proceed with the tranaction

S.SRINIVAS RAO
A.SUPRIYA
ADVOCATES
H.No.2-19-79/A/10/A. Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039
Cell: 9948104019

BEFORE THE COMMISSIONER FOR WORKMEN COMPENSATION CUM ASST. COMMISSIONER OF LABOUR-IV, TWIN CITIES ZONE, ANJAIAH KARMIKA SAMKSHEMA BHAVAN, RTC X ROADS, HYDERABAD.
W.C.NO.192 of 2023

Between:
Vislavath Sunitha and others ...Applicants.
AND
1.Ramavath Somla Naik
2.M/s.Royal Sundaram Generalin surance Co.Ltd.,rep.by its Manager ...Opp.parties.

NOTICE

To,
Ramavath Somla Naik S/o.late Ramavath Narayana Naik, aged: Major, Occ:Owner of vehicle bearing No.AP16 V 0766, R/o.H.No.1-48, Hafeezpet, Serilingampally, Ranga Reddy District, Hyderabad, T.S.Pin:500050.

Please take notice that the applicants herein filed the above W.C. against you before the above said Tribunal claiming compensation on account of death of Vislavath Kotya, in the road accident during the course of his employment under you as a Labour. The above said W.C.is posted **to 17-01-2024** for your appearance.
Therefore, you are hereby requested to appear before the above said court/tribunal **on 17-01-2024 at 3:00.p.m.,** either in person or through an Advocate duly instructed and file your counter if any. Failing which the above matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
P.NARASIMHA
ADVOCATE
H.No.13-68/A/1, Plot No.68. Road No.6, CMR Colony, Almasguda (v), Balapur(m),Ranga Reddy District, Hyderabad, T.S.Pin: 500112.
Cell: 9100085959/ 9440969419.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM-VII ADDL. METROPOLITAN MAGISTRATE
AT: HAYATNAGAR
O.S.NO: 126 OF 2020

BETWEEN:
Sri.Rompicherla Praveen Kumar, S/o.late.R.Jagannatha Krishna macharyulu, R/o.405, Pallava Enclave, Miyapur, Hyderabad. Mob# 9740520217 ...Plaintiff
AND
1.Sri.J.Basavi Reddy,S/o J.Lakshma Reddy Flat no 405, Gayathri Towers, Green Hills Colony, Kothapet, Hyderabad.
2.Sri.A.Ramulu S/o A.Ratnaiah, H.No.8-3-228/676/1, Rahamat nagar, Yousufguda, Hyderabad.
3.Sri.B.Narasaiah S/o Late Hanumanthu, H.No.3-5/2-B, Bharatnagar, Ramanthapur, R.R.District.
4.Smt R.Leelavathi W/o Late R.kumar swamy,
5.Sri.R.Sivanand S/o Late R.Kumar Swamy
6.Sri.R.Gajanand S/o.Late R.Kumar Swamy
7.Smt.R.Jayasri, D/o Late R.Kumar Swamy,
Defandants D5, D7, D8 are the residents of H.No:1-7-73, Satyana rayanapuram Colony, Chaitanya puri, P&T Colony, Saroornagar, Ranga Reddy District - 500060 ...Defandants

The above named plaintiff has filed a Suit for the declaration, recovery of possession and for the injunction under section 26 order 7 rules 1 and 2 of CPC, before the court of the ADDL.JUNIOR.CIVIL.JUDGE at Hayathnagar against the defendants no 1 to 7.The Summons /Notice sent through Court to you returned un-served. Therefore, Hon'ble Court ordered service of Notice on you by way of publication by fixing the date **on 22/01/24** for your appearance. You are therefore required to appear before the Hon'ble Court **at 10:30 A.M. on 22/01/24** either in person or though an Advocate. Failing which the matter will be decided in accordance with law.

(BY THE ORDER OF THECOURT)
J.SHALINI,
ADVOCATE,SJ LAW FIRM
Shop No. 10, 1st Floor, Mamatha Estates,Allwyn X Roads, Miyapur, Hyderabad, Telangana-500049, Ph:9885515039

PUBLIC NOTICE

The general public is hereby informed through this notice that my client **K.Karthik S/o.K.Ramesh Babu,** residing at H.No.22-223/1, Ground Floor, Aruna Society, Kukatpally Village and Municipaliety, Kukatpally Mandal, Malakajgiri District is the absolute owner of property Ground Floor with a built up area of 857 Sq.feets along with an undivided share of land admeasuring 50.Sq.Yards, (out of 152 Sq.yards), on Plot No. 192/B, in survey Nos.133, 134, 135/1 to 4 136/1, 3 and 164/1 situated at **"ARUNA SOCIETY"** Kukatpally Village and Municipaliety, (previous Balanagar Mandal, Rangareddy District) Kukatpally Mandal, Malakajgiri District having purchased under registered sale Deed Bearing Document No.11040/2006 dated **22-11-2006** Registered **on 22-11-2006.**
It is brought to the notice of general public that the original registered link sale deed document bearing No.5573/1994 Dated **22-06-1994** duly registered with RO, Ranga reddy **on 22-06-1994** in favour of **Kodali Ramesh Babu S/o.K. Prakasha Rao** have been lost/ misplaced while she traveling from Kukataplly to JNTU by my client and in spite of her best efforts she is unable to trace out the same.
My client apprehension is that the above said documents if found by 3rd parties may misuse the same or create any charge on the above said property by showing fictitious owners. The general public is here by informed through this notice not to enter into any kind of transaction, provide any lone by taking deposit of the original sale deeds to any person or persons. In the event any person finds the above said documents, kindly contact the under signed. Inspite of this notice if any person or persons mis-utilizes the above said registered documents, they will be solely responsible and will be prosecuted with criminal liability and in case of any third party transaction/s are held inrepect of the said properties, the same shall not bind on my client and will not get any right over said properties.

A.SUDARSHAN REDDY
Advocate
2-22-1/16/1T053, Flat No. 108, Advocate Alluri Residential Complex, Bhagyanagar Colony, Kukatpally, Hyderabad-500 072
Ph. No. 9908122977

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

మంగళవారం | జనవరి 09, 2024 | www.navatelangana.com

అక్రమ నిర్మాణాలు కూల్చివేత



● జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అక్రమ నిర్మాణాలను చేపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని కూకట్‌పల్లి సర్కిల్ జీహెచ్ఎంసీ ప్లానింగ్ అధికారులు అన్నారు. సోమవారం నాడు కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో గల షంషీగూడలో అక్రమ నిర్మాణాలను స్పెషల్ టాన్స్‌పోర్ట్ టీం నేతృత్వంలో జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. ఎంతటి వారైనా సరే అక్రమ నిర్మాణాలు చేపడితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మెదక్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కలిసి పూలబొకే, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రోహిత్ మాట్లాడుతూ... నూతన సంవత్సరంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో సంక్షేమ పథకాలు అంది పేదలకు మరింత మేలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకంగా జరిగేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు.

ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సతీమణి



● మర్రి మమత రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఆలయాలు ఆధ్యాత్మిక చింతనకు నిలయాలు అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమత రెడ్డి అన్నారు. సోమ వారం ఆమె,అల్వాల్ పట్టణ పరిధిలోని టెంపుల్ ఆల్వాల్ లో గల శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజకు హజరైన ఆమెను, ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఆలయాల సందర్శనతో దైవ ఆశీస్సులు లభించడంతో పాటు మానసిక సంతృప్తి లభిస్తుందన్నారు. ఆ ఏడుకొండల వెంకన్న స్వామి దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్, నాయకులు ఢిల్లీ పరమేష్, సంజీవరెడ్డి, సురేందర్ రెడ్డి, వీణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి హెూమ పూజా కార్యక్రమాలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం డివిజన్, రావినారాయణరెడ్డి నగర్ ఈస్ట్‌లో సోమేశ్ గురుస్వామి సన్నిధానం లో సోమవారం శ్రీ గణపతి హెూమ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డివిజన్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజి మురళీకృష్ణ, రెడ్డి ల్యాబ్ శ్రీనివాస్ గురు స్వామి, జీవన్ స్వామి, పలువురు అయ్యప్ప స్వాముల తో పాటు, మణికంఠ, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా శివరాత్రి యాదగిరి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) రాష్ట్ర ఎన్నికలు నగరంలోని హకీంపేట లో గల జూపల్లి బాలమ్మ గార్డెన్‌లో రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు అధ్యక్షతనలో జరిగాయి. ఈ ఎన్నికలల్లో ప్రస్తుతం మేడ్చల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ సేవలందిస్తున్న అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి (స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్) రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులుగా సాదుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా ఎన్.రమేష్ రావు, కోశాధికారిగా రాఘవేందర్ రెడ్డి,అధికార ప్రతినిధిగా జయసింహ గౌడ్, కన్వీనర్‌గా రమణారావు (2024-25) సంవత్సరానికిగా ఎన్నికయ్యారు. (2025-26) సంవత్సరానికి రాష్ట్ర అధ్యక్షులుగా శివరాత్రి యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఐ.వి.రమణారావు, రాష్ట్ర కోశాధికారిగా జయసింహ గౌడ్ ఎన్నికైనట్లు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన శివరాత్రి యాదగిరిని ట్రస్మ రాష్ట్ర, జిల్లా ప్రతి నిధుల బృందం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూం నగర్‌లోని చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ రాత్రి యాదగిరిని పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ గత కొన్నేండ్లుగా ట్రస్మలో విశిష్ట సేవలు చేసినందుల కు తనకు ఇంతటి అరుదైన గౌరవం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ పదవి మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.

గ్లాకోమాతో దృష్టి లోపం

నవతెలంగాణ-సిటీబ్యూరో

'గ్లాకోమా అనేది కంటి లోపలి ఒత్తిడి పెరగడం ద్వారా వర్ణించబడే ప్రగతిశీల కంటి పరిస్థితి. ఇది చికిత్స చేయకుండా వదిలేస్తే ఆప్టిక్ నరాల దెబ్బతినడానికి, దృష్టిని కోల్పోవడానికి దారి తీస్తుంది. ఈ ఆర్టికల్‌లో ఔషధాలు, శస్త్రచికిత్స జోక్యాలు, సంప్రదాయ విధానాలకు మించిన అత్యాధునిక పురోగతితో సహా వివిధ గ్లాకోమా చికిత్స ఎంపికలను అన్వేషిస్తున్నట్టు' కూకట్‌పల్లిలోని మాక్సివిజన్ సూపర్ స్పెషాల్టీ ఐ హాస్పిటల్స్ క్యాటరాక్ట్, గ్లాకోమా సర్జన్ డాక్టర్ కె.హర్షిత తెలిపారు. ఈ గ్లాకోమాను నిర్వహించడానికి ప్రాథమిక పద్ధతుల్లో మందల వాడక ఉందని, ఈ మందులు కంటి లోపలి ఒత్తిడిని తగ్గించ డానికి, ఆప్టిక్ నరాలకి మరింత నష్టం జరగకుండా నిరోధించడానికి రూపొందించబడినట్టు తెలిపారు.



ప్రభుత్వ భూములను కాపాడడంలో అధికారులు విఫలం

● బీజేపీ నాయకులు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరుతూ, బీజేపీ డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, బీజేపీ రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, బీజేవైఎం నేషనల్ ఆఫీసు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్, స్థానిక నాయకులతో కలిసి, కూకట్ పల్లి ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ లాస్ట్ బస్ స్టాప్ దగ్గర, శివాలయం గుడి ఎదురుగా 276 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమిలో సగం బిల్డింగ్ నిర్మాణంతో పాటు ప్రహరీ గోడను కూడా నిర్మించడం జరిగిందన్నారు. ఇట్టి ప్రహరి గోడ నిర్మాణాన్ని గతంలో రెవెన్యూ అధికారులు కులగోట్టారు. మరల తిరిగి ప్రహరీ గోడను నిర్మించాలని, వెంటనే దాన్ని తొలగించాలని ఎమ్మార్వోని కోరడం జరిగిందని అన్నారు. దీనిపైన ఎమ్మార్వో, ఆర్ఐ స్పందించి నోటీసులు ఇచ్చి తొలగిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వ భూమిలో నిర్మించిన నిర్మాణాన్ని నోటీస్‌లు ఇవ్వకుండా తొలగించాల్సిన అధికారులు నోటీసుల పేరుమీద కాలయాపన చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. మేము ఎట్టి పరిస్థితుల్లో రెవెన్యూ అధికారుల మాటలను సహించబోమని అధికారులు తొలగించకపోతే ప్రజాదర్బార్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం అవసరం అనుకుంటే కోర్టుకు కూడా వెళ్తామని అన్నారు. అలాగే సర్వేనెంబర్ 336 గల ప్రభుత్వ భూమిలో కూడా అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని అలాగే ధరణి నగర్ నాలపక్కన నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని కూడా వెంటనే తొలగించాలని అన్నారు. లేని పక్షంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు తప్పవని రెవెన్యూ అధికారులను హెచ్చరిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డిఎన్‌టీసెల్ జిల్లా నాయకులు ఎత్తరి రమేష్, జిల్లా నాయకులు నరసింహారెడ్డి, బీజేపీ నాయకులు రమేష్, ప్రకాష్, రేవంత్ అలాగే యువమోర్చ నాయకులు పాల్గొన్నారు.



వివాహిత అదృశ్యం

నవతెలంగాణ-బడంగ్‌పేట్



వివాహిత అదృశ్యమైన సంఘటన పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సోమవారం ఎస్ ఐ.మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం రాజేష్ ప్రదాన్, తన భార్య సస్మితా సాహులతో కలిసి ఉపాధి కోసం ఒరిస్సా రాష్ట్రం నుంచి వలస వచ్చి మహేశ్వరం మండలం తుక్కుగుడలోని అగ్రజా హెూటల్ సమీపంలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. ఇద్దరూ ప్రయివేటు ఉద్యోగం చేస్తు జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 4న 20 ఏండ్ల భాసుదేవ్ సాహు ఉద్యోగం కోసమని మధ్యాహ్నం సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దాంతో బంధువులను స్నేహితులను చుటు పక్కల ఉన్న పలువురిని భర్త రాజేష్ ప్రధాన్ ఆచూకీ కోసం సంప్రదించగా సమాచారం అందలేదు. ఈ మేరకు పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కవులు, నాట్య గురువులకు సత్కారం



నవతెలంగాణ-కల్చరల్

రాబోయే మకర సంక్రాంతిని పురస్కరించుకొని వై.ఎస్.అర్.మూర్తి చారిటబుల్ ట్రస్టు, హేపీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా నిర్వహణలో లక్ష్మీ నగర్ కాలనీ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో కవితా పఠన పోటీ శాస్త్రీయ నృత్య పోటీలు జరిగాయి ముఖ్య అతిథిగా ప్రముఖ నాట్య గురువు డాక్టర్ పీ. ప్రవీణ పాల్గొని మాట్లాడుతూ తెలుగు వారి సంప్రదాయ పండుగల్లో సంక్రాంతి ప్రధాన మైనదని అన్నారు. వైయస్అర్ చారిటబుల్ ట్రస్ట్ సందర్భానికి అనుగుణంగా కళా ప్రదర్శనలు సాహిత్య సంగీత గోష్ఠిలు నిర్వహిస్తూ మన సంస్కృతి వ్యాప్తికి దోహద పడుతోందని అభినందించారు.అధ్యక్షత వహించిన కళా పోషకులు వై.ఎస్.అర్. మూర్తి మాట్లాడుతూ శాస్త్రీయ నాట్యం సంగీతం లను ప్రమోట్ చేస్తూ ముందు తరాలకు అందించవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై వుందన్నారు. సంక్రాంతి సరదాలు అంశం పై జరిగిన కవితా గోష్ఠి లో రామ కిషన్, ఎన్.రఘురామ మూర్తి, ఏం. ఝాన్సీలు విజేతలు గా సత్కారం అందుకొన్నారు. నృత్య పోటీలలో అరుణ ప్రజ్ఞ అర్చన ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందగా ఉషా రాణి ప్రవల్లిక కాన్సొలేషన్ బహుమతులు పొందారు. వీరిని నగదు పురస్కారంతో సత్కరించారు గాయని వై కామేశ్వరి,ఆలయ డైరెక్టర్లు ప్రసాద్ రావు సాయి రామ్ పాల్గొన్నారు

ఘనంగా జాతీయ యమ్ షియా టీవీ క్విజ్ పోటీ, అవార్డు వేడుక

నవతెలంగాణ - ధూల్ పేట్



యమ్ షియా టీవీ ఛానల్ క్విజ్ పోటీ అండ్ అవార్డు వేడుక 4వ వార్షికోత్సవం సందర్భంగా పాతబస్తీ ధారుల్ షిఫాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా 2000 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ వేడుకలో ముఖ్య అతిథిగా అల్ ముస్తఫా ఇంటర్నేషనల్ యూనివర్శిటీ ప్రతినిధి చీఫ్ డాక్టర్ రెజా షకేరీ పాల్గొని హెచ్.ఇ. ఇరాక్ ముంబై న్యాయవాది ఒడే ఖుధైర్ అల్-అసాది, రాష్ట్ర మాజీ ప్రతినిధి మీర్ ఫిరసాత్ అలీ బాఖ్రీలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పోటీలో పాల్గొన్న వారిని అభినం దించారు. ఇతర శాఖలు కూడా ఉన్నారు. విజేతలకు అదృష్ట బహుమతి హెూలీ సిటీ కర్బలా ఇరాక్ జియారత్ ఇమామ్ హుస్సేన్ (ఏ.ఎస్) మొదటి బహుమతి మొహదబ్బాసలిఖాన్ (మల్కాజ్‌గిరి), రెండవ బహుమతి సోఫ్రుఫతిమా (హైదరాబాద్), మూడవ బహుమతి మసూమాజాఫెరి (ఔరంగాబాద్)లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టివి ఛైర్మన్ హాషీమ్ అలీ మీర్జా, డైరెక్టర్ సదాత్ అలీ ఖాన్, చీఫ్ యాంకర్ సయ్యద్ ఫియాజ్ హుస్సేన్, టెక్నికల్ డైరెక్టర్ హుస్సేన్ అలీ మీర్జా, హైదర్ ఇరానీ, హదీ రజ్వీ, యమ్ షియా టీవీ బృందం తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో సముచిత స్థానం..

- **ఉచిత మెడికల్ క్యాంపులో చీఫ్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ సర్వీస్ డాక్టర్.పాలంకి సత్య దత్తాత్రేయ**

నవతెలంగాణ - ధూల్ పేట్



విద్యతోనే సమాజంలో మనకు సముచిత స్థానం ఉంటుందని రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర, చీఫ్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ సర్వీస్ డాక్టర్.పాలంకి సత్య దత్తాత్రేయ అన్నారు. రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, అగర్వాల్ శిక్షా సమితి సంయుక్తంగా చార్మినార్ చార్‌కమాన్ అగర్వాల్ శిక్షా సమితి ఆవరణలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, అగర్వాల్ శిక్షా సమితి ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యను అందిస్తున్న అగర్వాల్ శిక్షా సమితి వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అగర్వాల్ శిక్షా సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ కేడ్రా మాట్లాడుతూ.. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాల వల్ల నియమిత కాలంలో పరీక్షలు చేసుకోవడం వల్ల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసుకొని తగిన చర్యలు తీసుకోవచ్చన్నారు. మెగా వైద్య శిబిరం నిర్వహించిన గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ యాజమాన్యనికి, వైద్యులకి, పారా మెడికల్ సిబ్బందికి అభినందించారు. రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ రవీంద్రనాథ్ గరగ మాట్లాడుతూ.. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్నికి తోడ్పాటు అందించిన అగర్వాల్ శిక్షా సమితి వారికి కతజ్ఞతలు తెలిపారు. రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వైద్యులు కన్సల్టెంట్ ఆప్తల్మాలజిస్ట్, క్యాన్సర్ బందంతో పాటు ఇతర పారా మెడికల్ సిబ్బంది అగర్వాల్ సంఘం సభ్యులకు సాధారణ వైద్య పరీక్షలతో పాటు గుండెకు సంబందించిన 2డీ ఎకో, ఈసిజి, క్యాన్సర్ కు సంబందించిన ప్యాప్ స్మియర్, ఆర్‌బీఎస్ , బీపీ, థర్మో మామోగ్రామ్ లాంటి పలు పరీక్షలు నిర్వహించి వారికీ అవసరమైన సూచనలు జారీ చేశారు. ముందుగా అతిథులను శాలువాలతో సన్మానించారు. సుమారు 500 పైగా అగర్వాల్ శిక్షా సమితి సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు స్థానిక అగర్వాల్ కమిటీ సభ్యులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. రెనోవా ఎస్ఐజీఎల్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్.నమ్రత శర్మ, డైరెక్టర్ అండ్ చీఫ్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ సర్వీసెస్, డాక్టర్.పాలంకి సత్య దత్తాత్రేయ, సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్. యుగంధర్ శర్మ,, కోఆర్డినేటర్ రవీంద్రనాథ్ గరగ, బిజినెస్ డెవలప్ మెంట్ జనరల్ మేనేజర్ రఘు మోహన్ రావు, అగర్వాల్ శిక్షా సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ కేడ్రా, మేనేజింగ్ ట్రస్టీ మోహన్ అగర్వాల్, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్. మోహన్ గుప్త, అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

నాగోల్‌లో చైన్ స్నాచింగ్

నవతెలంగాణ- నాగోల్

నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపూర్ కాలనీలో సోమవారం చైన్ స్నాచింగ్ చోటు చేసుకుంది. నాగోల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జైపూర్ కాలనీకి చెందిన జమండ్ల పద్మమ్మ అనే మహిళ సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటన్నర ప్రాంతంలో శ్రీనివాస్ నగర్ కాలనీలోని రోడ్ నెంబర్ 2 లో తన కుమారుడు నిర్మాణం చేపడుతున్న కొత్త ఇంటిని చూడటానికి తనతో పాటు తన ఇద్దరు కోడళ్ళ తో కలిసి వెళ్లింది. తన ఇద్దరు కోడళ్ళు కొత్త ఇంటిని చూడడానికి ఇంటిలోకి వెళ్ళగా ఆమె ఇంటి ముందర ఆటోలో కూర్చుని ఉంది. ఆ సమయంలో వైట్ స్కూటీపై ఓ గుర్తు తెలియని వ్యక్తి వచ్చి పద్మమ్మ మెడలోంచి బంగారు గొలుసు (3.623 గ్రాములు) నాను (2.500 గ్రాములు) ను వెనక వైపు నుంచి లాక్కెళ్లాడు. దాంతో వెంటనే బాధితులు నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

18వ వార్డును అభివృద్ధిలో ముందుంచుతా

- **కౌన్సిలర్ కాకుమాను సునీల్**

నవతెలంగాణ-తుర్కయంజాల్



తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడా పరిధిలోని 18వ వార్డును అభివృద్ధిలో ముందుంచుతానని కౌన్సిలర్ కాకుమాను సునీల్ ధీమా వ్యక్తంచేశారు. సోమవారం కమ్మగూడ పరిధిలోని మధురానాగర్ కాలనీలో రూ. 7 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన అంతర్గ మురుగుకాలువ నిర్మాణానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, మున్సిపాల్టీలో కాంగ్రెస్ చైర్‌పర్సన్ ఉన్నదని మున్సిపాల్టీని ఎలాంటి ఆటంకాలు లేకుండా అభివృద్ధి చేసుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజక వర్గంలో గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నందున అభివద్ధి లో మున్సిపాలిటీ కుంటుపడిందన్నారు.రాష్ట్రంలో, వార్డును అభివద్ధిలో రాజీలేకుండా ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కషి చేసా నని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వీధిలైట్ల సమస్య లేకుం డా పరిష్కరిస్తానని కాలనీవాసులకు భరోసా ఇచ్చారు.

కాలనీలో డ్రయినేజీ సమస్య పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-బడంగ్‌పేట్



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్‌లోని శివ సాయిా నగర్ కాలనీలో నెలకొన్న డ్రయినేజీ సమస్య పరిష్కారం కోసం తన వంతు కషి చేస్తానని బడంగ్ పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మెన్, కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు చిగురింత నరసింహారెడ్డి అన్నారు. సోమవారం కాలనీలో ఆయన పర్యటించి కాలనీ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. డ్రయినేజీ సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తామని అన్నారు. ఇప్పటికే మున్సిపల్ కార్పొరేషన్‌లో అనేక అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాళ్ళ గూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి,కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

'బీసీ సంక్షేమానికి కృషి చేస్తా..'

నవతెలంగాణ - ధూల్ పేట్



అర్ దీపేష్ రాజ్ వర్మను ఏఐఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఒవైసీ ఓబీసీ హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా నియమించారు.ఈ సందర్భంగా ఆయనను కలిసిన అనంతరం దీపేష్ రాజ్ వర్మ మాట్లాడుతూ.. దేశీ సంక్షేమానికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుంది అన్నారు. బీసీ సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. తనను ప్రోత్సహించి ఈ బాధ్యతలను అప్పగించిన అసదుద్దీన్ ఓవైసీకి కృతజ్ఞతలు తెలిపారు. తాను మీ దగ్గర చాలా నేర్చుకున్నానని, ఎప్పటికీ విలువైనది అన్నారు.



ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఎల్‌బీనగర్‌లో పరిశీలిస్తూ కంప్యూటర్‌లో ఎంట్రీ చేస్తున్నారు.

నవతెలంగాణ-ఎల్‌బీనగర్

లలిత జ్యూవెలర్స్‌లో మరోసారి చోరి

- **4 బంగారు గాజులు అపహరణ**

నవతెలంగాణ-బంజారాహిల్స్

పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరుగాంచిన బంగారు నగల షాపు లలిత జ్యూవెలరీస్‌లో మరోమారు దొంగతనం జరిగింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల 6 న పలువురు బంగారు కొనుగోలు చేయడానికి వచ్చారు. అందులో ఇద్దరు మహిళలు సుమారు 5.5 గ్రాముల విలువచేసే నాలుగు బంగారు గాజులను అపహరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సీసీ ఫుటేజ్ ల ఆధారంగా నిందితులను త్వరలోనే పట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో..
బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 63,050	▼	220
22 క్యారెట్లు	- 57,800	▼	200
కిలో వెండి	- 77,800	▼	200



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	70
రిటైల్ (లైవ్)	రూ.	92
స్కిన్‌తో	రూ.	133
స్కిన్‌లెస్	రూ.	152

బిజినెస్

ఫ్లిప్‌కార్ట్‌లో 7శాతం ఉద్యోగులపై వేటు..!



న్యూఢిల్లీ : ప్రముఖ ఈ-కామర్స్ వేదిక ఫ్లిప్‌కార్ట్ భారీగా ఉద్యోగులను తొలగించనుంది. పొదుపు చర్యల్లో భాగంగా వందలాది మందిని ఇంటికి పంపించడానికి కసరత్తు చేస్తుందని రిపోర్టులు వస్తున్నాయి. సిబ్బంది పనితీరు ఆధారంగా ఐదు శాతం నుంచి ఏడు శాతం ఉద్యోగులను తొలగించే యోచనలో ఉంది. ఏడాది కాలంగా కొత్త నియామకాలను నిలిపివేసింది. గత రెండేళ్లుగా వార్షిక పనితీరు ఆధారంగా ఉద్యోగులను తొలగిస్తూ వస్తుంది. వచ్చే మార్చి- ఏప్రిల్ నాటికి తొలగింపుల ప్రక్రియను పూర్తి చేసే పనిలో ఉంది. మింత్రా మినహా ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్‌లో 22 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ఇందులో నుంచి 1100-1500 మందిని ఇంటికి పంపించే ప్రక్రియను ప్రారంభించిందని సమాచారం. ఇప్పటికే స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ ద్వారా నిధులు సమకూర్చుకోవాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే పొదుపు చర్యలకు దిగుతోందని నిపుణులు భావిస్తున్నారు.

హ్యుందాయ్ రూ.6వేల కోట్ల పెట్టుబడులు



చెన్నయ్ : ప్రముఖ వాహన తయారీ సంస్థ హ్యుందాయ్ మోటార్ ఇండియా భారీ పెట్టుబడులను ప్రకటించింది. తమిళనాడులో కొత్త ప్రాజెక్టల కోసం మరో రూ.6,180 కోట్ల పెట్టుబడుల ప్రణాళికలను వెల్లడించింది. ఇందుకోసం తమిళనాడు 'గ్లోబల్ ఇన్వెస్టర్స్ 2024' కార్యక్రమంలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ మొత్తం గతంలో ప్రకటించిన పెట్టుబడులకు అదనమని వెల్లడించింది. వచ్చే పదేళ్లలో తమిళనాడులో రూ.20 వేల కోట్లతో విద్యుత్తు వాహనాల తయారీ, ఇవి ఛార్జింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయడంతోపాటు నైపుణ్య శిక్షణ కోసం పెట్టుబడులు పెట్టనున్నట్లు గతంలో ప్రకటించింది.

హెచ్ఎమ్‌డీఏ అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్‌గా ఎస్వీ ప్రదీప్ కుమార్ శెట్టి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్
హెచ్ఎమ్‌డీఏ అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్‌గా ఐఎఫ్ఎస్ అధికారి ఎస్వీ ప్రదీప్‌కుమార్ శెట్టిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇంతకు ముందు ఆయన పంచాయతీరాజ్ శాఖలో స్పెషల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

జనవరి 10 నుండి డిస్నీ+హాట్‌స్టార్‌లో మార్వెల్ స్టూడియోస్ ఎకో ప్రసారం

నవతెలంగాణ-హైదరాబాద్ : డిస్నీ+ హాట్‌స్టార్ మార్వెల్ స్టూడియో సమర్పిస్తున్న, ఉత్కంఠ రేకెత్తించే ఒరిజినల్ లైవ్-యాక్షన్ సిరీస్ ఎకో వీక్షించేందుకు ఉండండి. మార్వెల్ స్టూడియో 2021 హిట్, హాక్ఐలో ఆమె నాటకీయ పరిచయం అనంతరం ఓక్లహోమాలోని చోక్టావ్ నేషన్‌లోని తన మూలస్థానానికి మాయా లోపెజ్ తప్పించుకున్నట్లు ఈ సిరీస్‌లో తెలుస్తుంది. ఇది ఆమె కుటుంబం, వారసత్వాన్ని కూడా అన్వేషిస్తుంది. విల్సన్ ఫిస్క్ నేర సామ్రాజ్యంలో ప్రమాదకరమైన ప్రపంచాన్ని ఎదుర్కొన్నప్పుడు ఆమె శక్తి మరియు ప్రతీకారానికి సంబంధించిన కఠినమైన, స్వీయ-నియంత్రణ కథను సృష్టిస్తుంది. సిడ్నీ ఫ్రీలాండ్, కాత్రియోనా మెకెంజీ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో అలక్వా కాక్స్, విన్సెంట్ డి'ఒనోఫ్రియో వరుసగా మాయా లోపెజ్ మరియు కింగ్‌పిన్‌గా వారి పాత్రలను తిరిగి పోషిస్తున్నారు. మొట్టమొదటిసారిగా, మార్వెల్ స్టూడియోస్ ఎకో అన్ని ఎపిసోడ్‌లు జనవరి 10న హిందీ, ఇంగ్లీష్, తమిళం మరియు తెలుగులో డిస్నీ+ హాట్‌స్టార్‌లో ప్రసారం అవుతాయి. హాక్ఐ నుంచి ఎకో వరకు తన నటిగా తన ప్రయాణం గురించి అలక్వా కాక్స్ మాట్లాడుతూ, "నేను మార్వెల్ ప్రపంచంలోకి ప్రవేశించినప్పుడు, అది నాకు పెద్ద మార్పును, అవకాశాన్ని, ప్రయాణానికి నేను చాలా రుణ పడి ఉన్నాను" అని పేర్కొన్నారు.

ఆధార్ అప్డేట్ కోసం జనాల అవస్థలు

ఉదయం 4 గంటల నుండే క్యూలో పడిగాపులు

- చలిలో అక్కడే నిద్రిస్తూ.. టోకెన్ తీసుకుంటున్న పరిస్థితి
- వికారాబాద్ జిల్లా తాండూరు పోస్టాఫీస్ వద్ద బారులు తీరిన జనం
- ఆధార్ సెంటర్లు పెంచాలని డిమాండ్



నవతెలంగాణ-తాండూరు
ప్రభుత్వ పథకాలకు ఆధార్ తప్పనిసరి కావడంతో అప్డేట్ కోసం ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. అందులో తాండూరులో ఒకే సెంటర్ ఉండటంతో అప్డేట్ కోసం జనాలు ఉదయం 4 గంటల నుంచి చలిలో పోస్టాఫీస్ వద్ద బారులు తీరుతున్నారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో సోమవారం చోటు చేసుకున్నది. ప్రభుత్వం పలు పథకాల కోసం రేషన్ కార్డులకు ఈకేవైసీ చేయమని చెబుతోంది. దాంతో ప్రజలు ఆధార్ కార్డు సెంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. తాండూర్ పట్టణ కేంద్రంలో పోస్టాఫీస్ వద్ద నిత్యం ఆధార్ అప్డేట్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా రోజుకు సుమారు 30 నుంచి 40 మంది వరకే ఉండేవారు. అయితే ప్రజా పాలన దరఖాస్తులతో పాటు బ్యాంకు తదితర వాటి కోసం ప్రతిదానికి ఆధార్ అవసరం ఉండటంతో ప్రజలు ఉదయం నాలుగు గంటలకు వరుసలో నిలబడాల్సి వస్తోంది. తాండూర్ నియోజకవర్గంగా ఆధార్ సెంటర్లు సరిగ్గా లేకపోవడంతో ఈ పోస్టాఫీస్ వద్ద సోమవారం ఉదయం 4 గంటలకే చలిలో భారీ ఎత్తున జనాలు ఎగబడ్డారు. లోపలికి చొచ్చుకుపోయే ప్రయత్నం చేశారు. దాంతో జనాలపై ఆధార్ నిర్వాహకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వారిని తరిమికొట్టే ప్రయత్నం చేశారు. ప్రజలు పెద్ద మొత్తంలో రావడంతో టోకెన్లు ఇచ్చారు. నాలుగు, ఐదు రోజుల డేట్లు వేసి ఇచ్చే టోకెన్ల కోసం కూడా ప్రజలు ఎగబడ్డారు. వృద్ధులు, చిన్నారులు సైతం ఇబ్బంది పడాల్సి వస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ఇదిలా ఉంటే క్యూలో నిల్చున్నా ఆధార్ అప్‌డేట్ అవుతుందనే నమ్మకం లేకుండా పోయిం దని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆధార్ కేంద్రాల సంఖ్యను పెంచాలని కోరుతున్నారు.

6 శాతం చిత్తడి నేలలు..40 శాతం జీవ సంపద

- జీవవైవిధ్యం పెంపు కోసం అందరి సహకారం అవసరం
- సీఎస్ఆర్ఎమ్ అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర ఎస్.గవలి
- ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో బయోడైవర్సిటీ వర్క్‌షాపు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్
భూ ఉపరితలంలో ఆరు శాతం చిత్తడి నేలలున్నాయనీ, అందులోనే 40 శాతం జీవ సంపద ఉందని సీఎస్ఆర్ఎమ్ అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర ఎస్.గవలి అన్నారు. దేశంలో జీవ వైవిధ్యాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్‌డీపీఆర్) సహకారంతో నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఆధ్వర్యంలో చిత్తడి నేతలు, జీవవైవిధ్యం అనే అంశంపై ఐదు రోజుల పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ సమావేశం సోమవారం ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో ప్రారంభమైంది. వివిధ రాష్ట్రాల నుంచి మొత్తం 17 మంది సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వాగతోపన్యాసం చేశారు. జీవవైవిధ్యం కన్వెన్షన్‌లో సంతకం చేసి చాలా దేశాలకు భారత్ రోల్‌మోడల్‌గా నిలుస్తోందన్నారు. బయోలాజికల్ డైవర్సిటీ కోసం ప్రత్యేకంగా యాక్టును తీసుకొచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఎన్ఐఆర్‌డిపిఆర్ డైరెక్టర్ జనరల్ ఐఎఎస్ డాక్టర్ జి. నరేంద్రకుమార్ మాట్లాడుతూ..జీవవైవిధ్యం పెంపొందించేందుకు తాను చేసిన కృషిని అనుభవపూర్వకంగా పంచుకున్నారు. అధిక దిగుబడినిచ్చే వివిధ రకాల చెరకులో రెడ్ డాట్ వ్యాధి సృష్టించిన సంక్షోభాన్ని అధిగమించడానికి పంటల వైవిధ్యం ద్వారా విజయవంతమైన నమూనాను ఎలా రూపొందించారనే విషయాన్ని తెలిపారు. డాక్టర్ సి.అచలేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మహారాష్ట్ర వెదురు రైతులు ఎదుర్కొంటున్న అకాల పుష్పించే సమస్యలను ఉదహరిస్తూ, బయో-ఎకానమీపై అది ఎలా ప్రభావం చూపుతున్నదో వివరించారు. జీవవైవిధ్యం పెంపు కోసం తాము చేస్తున్న కృషిని వివరించారు. బయోడైవర్సిటీ యాక్టు2002 లక్ష్యాలను వివరించారు. కార్యక్రమంలో ఎన్‌బీఏ సెక్రటరీ డాక్టర్ బి.బాలాజీ, సీఎస్ఆర్ఎమ్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతీస్ సత్యపాలన్, తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 7న మోడల్ స్కూళ్లలో ప్రవేశాల పరీక్ష

- ఈనెల 12 నుంచి దరఖాస్తుల స్వీకరణ షురూ
- నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో 2024-25 విద్యాసంవత్సరంలో ఆరో తరగతి ప్రవేశాలతోపాటు ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ భర్తీ కోసం నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు సిహెచ్ రమణకుమార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లలో ఆంగ్ల మా ధ్యమంలో బోధన ఉంటుందని తెలిపారు. ఈనెల 12 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభ మవుతుందని పేర్కొన్నారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేది వచ్చేనెల 22 వరకు ఉందని సూచించారు. ఏప్రిల్ ఒకటి నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే ందుకు అవకాశముంటుందని తెలిపారు. అదేనెల ఏడో తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరో తరగతి, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఏడు నుంచి పదో తరగతి వరకు దరఖాస్తు చేసిన విద్యార్థులకు రాతపరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్థానిక మండలాల్లోనే పరీక్షా కేంద్రాలుంటాయని వివరించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, వికలాంగులు రూ.125, ఓసీలు రూ.200 దరఖాస్తు ఫీజు చెల్లించాలని కోరారు. ఈనెల 12 నుంచి www.tsmodelschools.com వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ పీఠం కాంగ్రెస్ కైవసం

చైర్మెన్‌పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం
- మున్సిపాల్టీలో కోమటిరెడ్డి మార్క్



నవతెలంగాణ- నల్లగొండటౌన్
నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డిరెడ్డి పై కాంగ్రెస్ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మొత్తం 48 మంది కౌన్సిలర్లు ఉండగా, 47 మంది ఓటింగ్‌కు కార్యక్రమానికి హాజరయ్యారు. అనుకూలంగా 41 మంది, వ్యతిరేకంగా ఐదుగురు ఓటు వేశారు. అవిశ్వాసం నెగ్గడంతో చైర్మెన్ సైదిరెడ్డి పదవిని కోల్పోయారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ గైర్హాజరు కాగా, స్వతంత్ర కౌన్సిలర్ పిల్లి రామరాజు తటస్థంగా ఉన్నారు. దీంతో నల్లగొండ మున్సిపాలిటీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి మార్కు సాధించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ మందిరంలో ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. నల్లగొండ మున్సిపాల్టీలో మొత్తం 48 వార్డులు ఉన్నాయి. నాలుగు సంవత్సరాల కిందట జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి 20 మంది కౌన్సిలర్లు, కాంగ్రెస్ 20 మంది కౌన్సిలర్లు, బీజేపీ నుంచి ఆరుగురు, ఎంఐఎం నుంచి ఒకరు గెలుపొందారు. రెండు సంవత్సరాల కిందట అనారోగ్యంతో 26వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ మృతిచెందారు. దీంతో ఆ వార్డు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. మరో వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ బీఆర్ఎస్‌లో చేరడంతో ఆ పార్టీ బలం 22కి చేరింది. అప్పటి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఓటుతో చైర్మెన్ పీఠం బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో 9 మంది కౌన్సిలర్లు కోమటిరెడ్డి వెంకట రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వెంకటరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందగానే మరో ఆరుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. ఈ క్రమం లో కాంగ్రెస్ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మెన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని ఇటీవల కలెక్టర్‌ను కోరారు. దాంతో సోమవారం అవిశ్వాస తీర్మానం పై ఓటింగ్ జరిగింది. ఈ సమయంలో కాంగ్రెస్‌కు ఆరుగురు బీజేపీ కౌన్సిలర్లతోపాటు బీఆర్ఎస్ కౌన్సిలర్ కూడా మద్దతు ప్రకటించారు. అవిశ్వాసం లో కాంగ్రెస్ నెగ్గడంతో మందడి సైదిరెడ్డి మున్సిపల్ చైర్మెన్ పదవి కోల్పోయారు. దీంతో కాంగ్రెస్ కౌన్సి లర్లలో ఒకరిని చైర్మెన్‌గా ఎన్నుకునే అవకాశం ఉంది.

గ్రానైట్ క్వారీలతో కాలరాత్రులు

కొండలు, కొలనులు, జీవనోపాధికి ప్రమాదం

తమిళనాడులో మధురై ప్రజల ఇబ్బందులు



చెన్నై: తమిళనాడులోని మధురై లో గ్రానైట్ క్వారీలో అక్కడి ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. క్వారీల యజమానులు లాభార్జనే ధ్యేయంగా పని చేయటం, నియమ నిబంధనలను గాలికొదిలేయటం, అధికారుల పర్యవేక్షణ లోపించటం వంటి కారణాలు అక్కడి ప్రజలను ఆందోళనల్లోకి నెట్టివేస్తున్నాయి. "కొలనులు, బోరుబావులు ఎక్కువగా కలుషితం కావటంతో చాలా మంది గ్రామస్తులు కిడ్నీ వ్యాధితో బాధపడు తున్నారు. గ్రానైట్ క్వారీలు మూత పడిన తర్వాత క్రమంగా మరణాలు తగ్గుముఖం పట్టాయి. అయినప్పటికీ, వ్యవసాయం ఇప్పటికీ దాదాపు అసాధ్యం. దీంతో చాలా మంది ఆ గ్రామాన్ని విడిచిపెట్టవలసి వచ్చింది" అని గ్రామస్థులు కొందరు తెలిపారు.

ఒక దశాబ్దం క్రితం కిడ్నీ వ్యాధితో పి.దురైరాజ్ మరణించారు. దీనికి కారణం ఇక్కడి గ్రానైట్ క్వారీ తవ్వకాలే. అతని భార్య ఇందిర (40) గ్రానైట్ క్వారీలపై ఆందోళన వ్యక్తం చేశారు. " జీవనోపాధి, ప్రియమైన వ్యక్తి యొక్క నష్టాల బాధ ఇప్పటికీ స్పష్టంగా కనిపిస్తున్నది. అతని మరణం తర్వాత నేను నా మేన కోడలు పుష్పవల్లితో కలిసి 15 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఒట్ట కోవిల్ పట్టి వద్ద నివసించటానికి పాఠశాల కు వెళ్ళే తన ఇద్దరు కుమారులతో సరుగువలయపట్టిలోని తన వివాహ గృహాన్ని విడిచిపెట్టింది" అని తెలి పారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యం లోనే మధురైలోని యాజమాన్య ఇటీవల గ్రానైట్‌ల నిర్వహన కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. మేలూర్ తాలూకాలోని సెక్కిపట్టి, అయ్యపట్టి, తిరుచునై రెవెన్యూ గ్రామాలలోని నాలుగు ప్రాంతాల నుంచి బహుళ వర్ణ గ్రానైట్‌లను 20 సంవత్సరాల లీజుకు తీసుకోవటానికి టెండర్ దరఖాస్తులను ఆహ్వానిస్తూ మధురై కలెక్టర్ ఎం.ఎస్ సంగీత గతేడాది అక్టోబర్ 3న నోటిఫికేషన్ జారీ చేయటం గమనార్హం. ఇక్కడ జరిగినే మైనింగ్ కార్యకలాపాల కారణంగా ఇక్కడి ప్రజలపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు చూపాయనీ, ఇందిర వంటి బాధితులు ఇక్కడ వందల సంఖ్యలో ఉన్నారని స్థానికు లు తెలిపారు.

వీటి కారణంగా తాము అనేక కాలరాత్రులను గడుపు తున్నామనీ, ప్రకృతి వనరులతో పాటు తమ జీవనోపాధికీ ఇబ్బంది కలుగుతున్నదని ఇక్కడి ప్రజలు అంటున్నారు. కాబట్టి ఈ విషయాల ను దృష్టిలో ఉంచుకొని ఇక్కడి అధి కార యంత్రాంగా గ్రానైట్ క్వారీలను, వాటి తవ్వకాలను నియంత్రించాలని వారు కోరుతున్నారు.

అమ్మకానికి కన్న పిల్లలు !

- దబ్బుల కోసం దారుణానికి సిద్ధమైన తండ్రి

నవతెలంగాణ - జడ్చర్ల
డబ్బుల కోసం కన్న తండ్రి ముగ్గురు పిల్లలను అంగట్లో అమ్మకానికి పెట్టాడు.. విషయం తెలిసి అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడం తో పిల్లలను రక్షించారు. ఈ ఘటన మహబూబ్‌నగర్ జిల్లా భూత్పుర్ మండలం తాడిపర్తి గ్రామంలో వెలుగుజూసింది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రఫీయొద్దీన్‌కు జడ్చర్ల పట్టణానికి చెందిన హబీబాతో వివాహమైంది. వీరికి ముగ్గురు సంతానం. కాగా రఫీ కుటుంబంతో జడ్చర్ల పట్టణంలోని గౌరీశంకర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇటీవల భార్యాభర్తల మధ్య ఆస్తుల గొడవలు జరుగుతున్నాయి. కాగా ఆదివారం ఉదయం ముగ్గురు పిల్లలను తీసుకొని ఇంట్లో చెప్పకుండా హైదరాబాద్‌కు వెళ్లిపోయాడు. అక్కడ రూ.9 లక్షలకు పిల్లలను అమ్మకానికి పెట్టాడని, తనకు అత్తవారి ఇంటి నుంచి రావలసిన సొమ్ము ఆస్తి పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్టు బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు చెప్పారు.

జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధికి శ్రీకారం

- సీఎం రేవంత్ సొంత జిల్లా మహబూబ్‌నగర్‌తో ముందడుగు
- కొత్త పెవిలియన్, డ్రెస్సింగ్ రూమ్స్, కార్యాలయం ప్రారంభం:హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు



హైదరాబాద్: తెలంగాణలో గ్రామీణ క్రికెట్ అభివద్ధికి సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా మహబూబ్‌నగర్ నుంచే శ్రీకారం చుట్టామని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి మాజీ ఫుట్‌బాల్ ప్లేయర్ కావడంతో, క్రీడలపై సీఎంకు ఉన్న ఆసక్తిని గమనించి మహబూబ్‌నగర్ నుంచి జిల్లాల క్రికెట్ అభివద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. సోమవారం జగన్‌మోహన్ రావు సహచర హెచ్‌సీఏ కార్యవర్గ సభ్యులు, స్థానిక ఎమ్మెల్యే వై.శ్రీనివాస్ రెడ్డితో కలిసి మహబూబ్‌నగర్‌లో హెచ్‌సీఏ నిధులతో నిర్మించిన స్టేడియంలో, సుమారు రూ.25 లక్షలతో పూర్తి చేసిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహబూబ్‌నగర్ క్రికెట్ అసోసియేషన్ కార్యాలయం, పెవిలియన్, డ్రెస్సింగ్ రూమ్‌లను లాంఛనంగా ప్రారంభించి, అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ హైదరాబాద్ స్థాయిలో జిల్లాల హెడ్ క్వార్టర్స్‌లోనూ స్టేడియాల నిర్మాణం, హెచ్‌సీఏ అకాడమీలను నెలకొల్పు తామన్నారు. ప్రతిభావంతులైన గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసి, వారికి రాష్ట్ర జట్లు తరఫున ఆడేందుకు అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈనెల 25 నుంచి జరగనున్న భారత్-ఇంగ్లండ్ టెస్టు మ్యాచ్ పూర్తయిన తర్వాత జిల్లాల్లో క్రికెట్ అభివద్ధిపై మరింత ఫోకస్ పెడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జగన్‌మోహన్‌రావుతో పాటు హెచ్‌సీఏ కార్యదర్శి దేవ్‌రాజ్, ఉపాధ్యక్షుడు దల్జీత్ సింగ్, కోశాధికారి శ్రీనివాస్, కౌన్సిలర్ సునీల్ అగర్వాల్, మహబూబ్‌నగర్ జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

వ్యవసాయ వర్సిటీ భూమిని హైకోర్టుకు కేటాయించడం దుర్మార్గం

- ఈ నిర్ణయం విద్యార్థుల చదువులకు నష్టం చేయడమే
- 55 జీవోను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
నూతన హైకోర్టు భవన నిర్మాణం కోసం వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన భూమిని కేటాయించడం దుర్మార్గపు చర్య అని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ విమర్శించింది. విద్యార్థుల చదువులకు నష్టం చేయడం కోసమే ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని తెలిపింది. హైకోర్టు భవన నిర్మాణం కోసం వ్యవసాయ వర్సిటీ భూమిని కేటాయిస్తూ ఇచ్చిన జీవో నెంబర్ 55ను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన హైకోర్టు భవనాన్ని నిర్మించేందుకు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో వందెకరాలు కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయిస్తూ జీవోనెంబర్ 55ను జారీ చేసిందని తెలిపారు.

ఆ భూమిని తీసుకుంటున్నట్టు కూడా కనీసం సమాచారం విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం ఇవ్వలేదని పేర్కొన్నారు. ఉద్యానవన వర్సిటీ భూమి 57.5 ఎకరాలు, వ్యవసాయ వర్సిటీ భూమి 42.5 ఎకరాల భూమి కలిపి వందెకరాలను హైకోర్టుకు కేటాయించారని తెలిపారు. విద్యార్థుల చదువులు, పరిశోధనలు, అభివృద్ధి కోసం ఈ భూమిని ఉపయోగించాలని సూచించారు. కానీ వర్సిటీ అధికారులను, విద్యార్థులను స్పందించకుండా ఎవరికీ తెలియకుండా భూమి కేటాయించడం దుర్మార్గపు చర్యఅని విమర్శించారు. దీనిపై వర్సిటీ అధికారులు కోర్టుకు వెళ్లాలని కోరారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కూడా భూమిని తీసుకోవాలని అనుకున్నప్పుడు అప్పటి వీసీ రఘువీర్ రెడ్డి అడ్డుకున్నారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం రెగ్యులర్ వీసీ లేకపోవడం, ఐఏఎస్ అధికారి రఘునందన్ రావు ఇన్‌చార్జ్ వీసీగా ఉండటం వల్ల కనీసం అభ్యంతరం తెలపలేదని తెలిపారు. ఆ భూములను వర్సిటీకే ఇవ్వాలనీ, హైకోర్టు భవనానికి వేరే చోట భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కాస్ ప్లేయర్స్ ఫుల్ హౌస్!

నవతెలంగాణ-హైదరాబాద్ : కామిక్ కాన్ ఇండియా హైదరాబాద్‌లోని ఆరోమలే కేఫ్, ఫిల్మ్‌నగర్లో కాస్ప్లే నిపుణులు-మేధా శ్రీవాస్తవ మరియు జోహైర్ ఖాన్‌లతో కలిసి ఎలక్ట్రిఫైయింగ్ కాస్ప్లే వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమం నగరంలో హైదరాబాద్ కామిక్ కాన్ తిరిగి రావాలని ఊహించి నిర్వహించబడింది, ఇది పూర్తి సభను చూసింది. వర్క్‌షాప్ మునుపెన్నడూ లేని విధంగా లీనమయ్యే అనుభవాన్ని, అంతర్దృష్టులను మరియు మొత్తం వినోదాన్ని అందించింది. మేధా శ్రీవాస్తవ, ప్రఖ్యాత ఇలస్ట్రేటర్ మరియు ముంబైకి చెందిన కాస్‌ప్లేయర్, ఆమె ఆకర్షణీయమైన దృశ్యమాన కళాఖండాలు మరియు వినూత్నమైన కాస్ప్లేలకు ప్రసిద్ధి చెందింది, హైదరాబాద్‌కు చెందిన అత్యంత అనుభవజ్ఞుడైన కాస్ప్లేయర్ జోహైర్ ఖాన్ %ఖ.ఎ.ఖఱఱఎఱ% లెమన్ సోర్బెట్‌తో జతకట్టింది. విభిన్న అభిమానుల మధ్య కాల్పనిక పాత్రలకు జీవం పోయాలనే తపనతో, జోహైర్ హైదరాబాద్ కాస్ప్లేయర్స్ క్లబ్ నిర్వాహకులలో ఒకరిగా పనిచేస్తూ హైదరాబాద్‌లోని కాస్ప్లే సన్నివేశాన్ని చురుకుగా రూపొందిస్తున్నాడు.

గ్రిసెల్లి సిండ్రోమ్‌తో బాధపడుతున్న 14-నెలల చిన్నారికి బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్

నవతెలంగాణ-హైదరాబాద్ : గ్రిసెల్లి సిండ్రోమ్ (GS)తో బాధపడుతున్న 14 నెలల చిన్నారికి బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ (BMT) విజయవంతంగా నిర్వహించటం ద్వారా హైదరాబాద్‌లోని సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద నున్న అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ (AOI) ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. కన్సల్టెంట్ పీడియాట్రిక్ హెమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ సి.ఎస్. రంజిత్ కుమార్ నేతృత్వంలో సాధించిన ఈ విజయం సంక్లిష్టమైన పీడియాట్రిక్ కేసులకు చికిత్సనందించటంలో AOI నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

కేజీబీవీ బోధనేతర సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి

- మంత్రి సీతక్కకు ఐఎఫ్‌టీయూ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
రాష్ట్రంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ) ల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని ఐఎఫ్‌టీయూ అనుబంధ ప్రగతిశీల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల నాన్‌టీచింగ్, వర్కర్స్ అసిసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంత్రి సీతక్కను సోమవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎల్ పద్మ, ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ ప్రదీప్ కలిసి వినతిపత్రం సమర్పించారు. 475 కేజీబీవీలు, మోడల్ స్కూల్ హాస్టళ్లలోని బోధనేతర సిబ్బందికి జీతాలను పెంచాలనీ, మూల వేతనాన్ని నిర్ణయించాలని కోరారు. గురుకుల విద్యాసంస్థల్లో, కేజీబీవీల్లో ఉద్యోగులకు చెల్లిస్తున్న వేతనాలకు చాలా వ్యత్యాసం ఉందని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని మంత్రి కోరారు. కేజీబీవీ సర్వీసును ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజీ ఇవ్వాలని పేర్కొన్నారు. కంప్యూటర్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్లకు పూర్తికాలం వేతనాలివ్వాలని తెలిపారు. మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఆమె సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.